### నేరాల కట్టడి, రోడ్డు ప్రమాదాల నియంత్రణపై

# ప్రత్యేక దృష్టి సారించాలి

పెండింగ్ కేసులపై అధిక దిష్టి సారించి సత్వరమే పరిష్కరించాలి.
సైబర్ నేరాలపై క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలి.
ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ పోలీస్ శాఖపై మరింత నమ్మకం పెంపొందించేలా సేవలు అందించాలి.
ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ. ఆర్. దామోదర్ ఐ.పి.యస్.







**పామూరు, పెన్ పవర్, జూలై04**

సాధారణ తనిఖీల్లో భాగంగా శనివార కనిగిరి సబ్ డివిజన్లోని పామూరు పోలీసు స్టేషన్ల ను జిల్లా ఎస్పీ ఏ. ఆర్. దామోదర్ ఐ.పి.యస్.తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలు, పలు రికార్డ్స్, రిషప్షెన్, రిసెప్షన్ కౌంటర్ తనిఖీ చేసి మండల పరిధిలో తరచుగా నమోదవుతున్న నేరాలు, పిర్యాదుల తీరుతెన్నులు, కేసుల స్థితిగతులు మొదలగు అంశాలను పరిశీలించారు. పోలీసు సిబ్బంది ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలని, సంఘటనలపై, ప్రజా పిర్యాదు వేగంగా స్పందించాలని ఆదేశించారు. కేసుల దర్యాప్తులో నాణ్యమైన వేగవంతమైన దర్యాప్తు చేయాలని బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని సూచించారు. ప్రజలను భాగస్వామ్యం చేస్తూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించాలన్నారు. రహదారి వెంట భద్రతను బలోపేతం చేసి రోడ్డు ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. గుడ్ టచ్ – బ్యాడ్ టచ్ పై విస్తృతంగా స్కూల్ /కళాశాలల్లో అవగాహన కల్పించాలని, గంజాయి వంటి మాదక ద్రవ్యాలు సేవించడం వల్ల కలిగే దుష్ప్రభావాలు, చట్టాలు, గురించి, అవగాహన కల్పించాలన్నారు. .రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. స్టేషన్లో పని చేస్తున్న సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. ఈ ఆకస్మిక తనిఖీలో జిల్లా ఎస్పీ వెంట ఎస్బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, పామూరు సిఐ. భీమా నాయక్, ఏఎస్ఐ. షేక్.జిలానీ భాష పోలీస్ సిబ్బంది ఉన్నారు.

పెన్ పవర్ ప్రకాశం

### అబ్బో మీ ఎమ్మెల్యే

# సామాన్యుడు కాదు

సీఎంను కలిసినా, మంత్రులను ఎంపీని కలిసినా గిద్దలూరు అభివృద్ది పైనే ధ్యాస
ఎప్పుడు ఎవరి ని కలిసినా చేతిలో అబివృద్ధికి వలసిన
అర్జీలు అంచనాల డెక్యమెంట్లు రెడీగా ఉంటాయి
ఒక ప్రణాళికతో అన్ని సాధిస్తారు -ఎమ్మెల్యే ముత్తుముల కు ఎంపీ మాగుంట కితాబు



**గిద్దలూరు పెన్ పవర్ జులై 5**

అబ్బో మీ శాసనసభ్యులు సమాన్యమైనవారు కాదు . ఎప్పుడు చూసినా చేతిలో నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి అర్జీలు, వాటికి సంభందించిన అంచనాలను కుడారెడిచేయిచి దగ్గర పెట్టుకొని ఉంటారు. అమరావతిలో సీఎం ను , ఉపముఖ్యమంత్రి నైనా ,ఏ శాఖ మంత్రి ని కలిసినా వెంటనే అబివృద్ధి కి సంబంధించిన ఆర్జి ఇవ్వటం దానికి సంబంధించిన నిధులు సాధించటం వెన్నతో పెట్టిన విద్యయని, ఏ మంత్రి అయినా అధికారులతో అంచనాలు వేయించ మంటే వెంటనే తన చేతులోని అంచనాలను వెంటనే సమర్పించి నిధులు కోరడం పరిపాటిగా మారిందన్నారు. ఒక ప్రణాళికతో సిద్ధంగా ఉంటారని పేర్కొంటూ ఎంపీ మాగుంట ఎమ్మెల్యే అశోకు కితాబిచ్చారు. ఎప్పుడు ఎక్కడికి వెళ్లినా పూర్తి అంచనాలతో సిద్ధంగా ఉంటారని పేర్కొన్నారు. అందుకే ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే నియోజకవర్గానికి వేల కోట్ల నిధులు తెచ్చి ఎంతో అబివృద్ధి చేశారన్నారు. పట్టణంలో ఎన్నో సిమెంట్ రోడ్లు, వేశారని పార్క్ ల ఏర్పాటుకు సిద్ధమయ్యారని తెలిపారు. వైద్య శాల అభివృద్ధి, విద్యుత్ శాఖలో ట్రాన్స్ఫార్మర్స్ , ఇక పోతే ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి లెక్కాలేనన్ని నిధులు తెచ్చి పేదల ఆరోగ్యానికి భరోసా కల్పించి యోధుడ న్నారు ఎల్లవేళలా నియోజకవర్గ అభిరుధిపైనే ధ్యాసని సభలోనే కితాబిచ్చారు.

## లోక్ అదాలత్ లో 254 కేసుల పరిస్కారం

### రాజీ మార్గమే రాజమార్గం





**గిద్దలూరు పెన్ పవర్ జులై 5**

ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆదేశముల మేరకు శనివారం గిద్దలూరు కోర్టుల ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడినది రాజీ ద్వారా కేసులను పరిష్కరించుకుంటే విలువైన సమయము, ధనము, వ్యయ ప్రయాసాలకు లోను కాకుండా, సమస్యలను పరిష్కరించుకోవలసినదిగా గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ. ఓంకార్ న్యాయ విజ్ఞాన సదస్సు లో పిలుపునిచ్చారు .అడిషనల్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాసు కె .భరత్ చంద్ర మాట్లాడుతూ క్షణికావేశంలో చేసిన తప్పులకు రిజిస్టర్ అయిన కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కరించుకొని, అప్పీలు లేని అవార్డును పొందవలసినదిగా తెలియజేశారు .గిద్దలూరు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పి.ఎన్.శేషశయనారెడ్డి ఈ కార్యక్రమమునకు అధ్యక్షత వహించారు. అనంతరం జరిగిన జాతీయ లోక్ అదాలత్ లో కేసులను రెండు బెంచీలు ఏర్పాటు చేసి పరిష్కరించారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ ఏ .ఓంకార్ సివిల్ బెంచ్ కు ప్రిసైడింగ్ ఆఫీసర్ గా , మెంబర్లగా ఏ .ఆనంద్ కుమార్ , ఎస్కే. ఫాజిల్ వ్యవహరించారు .అడిషనల్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కె .భరత్ చంద్ర ప్రిసైడింగ్ ఆఫీసరుగా, మెంబర్లుగా మోడి. పిచ్చయ్య మరియు వి.వి.ఎన్ .సుధీర్ కుమార్ వ్యవహరించారు ఈ కార్యక్రమంలో సీనియర్, జూనియర్ న్యాయవాదులు ,పారా లీగల్ వాలంటర్ అద్దంకి. మధుసూధ న రావు, కోర్టు సిబ్బంది, కక్షిదారులు పాల్గొన్నారు. సివిల్ కేసులు...నగదు వసూలు కేసులు 16 ,డిక్రీ అమలు కేసులు 9,పార్టీషన్ కేసు 1 ,స్పెసిఫిక్ పర్ ఫామెన్స్ 1, పర్మనెంట్ ఇంజక్షన్ 3 , బి.యస్.ఎన్. ల్ కేసులు 10 ..సివిల్ కేసులు మొత్తం 40..కక్షి దారులకు అందిన మొత్తం 1,07,83,154 రూపాయలు...క్రిమినల్ కేసులు. ఐపిసి %ఇ% బిఎన్ ఎస్. సెక్షన్స్ 62 కేసులు , ఎక్సయిజ్ కేసులు 21 , భరణం ,గృహహింస కేసులు 10, చెక్ బౌన్స్ కేసులు 3 , అడ్మిషన్స్ 118...మొత్తం 214 సివిల్ కేసులు..సివిల్ , క్రిమినల్ మొత్తం కేసులు 254..కక్షి దారులకు అందిన మొత్తం నగదు 2,06,88,554 రూపాయలు రికవరి చేశారు.

# మహిళా సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం అండ

### - జిల్లా కలెక్టర్ (ఇన్చార్జి) ఆర్.గోపాలకృష్ణ









**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు,పెన్ పవర్ జూలై 05**

మహిళలు అన్ని రంగాల్లోనూ ముందడుగు వేసేలా రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉందని జిల్లా కలెక్టర్ (ఇన్చార్జి) ఆర్.గోపాలకృష్ణ చెప్పారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) లోని రిసోర్స్ పర్సన్స్ (ఆర్.పీ)కు 164 ట్యాబులు డిజీ లక్ష్మిలకు 100 బయోమెట్రిక్ పరికరాలను శనివారం ప్రకాశం భవనంలోని గ్రీవెన్స్ హాలులో పంపిణీ చేశారు.;;మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ పి. శ్రీహరి;;అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు స్థానిక శాసనసభ్యులు

దామచర్ల జనార్దన్ రావు, ఆస్టర్ రమేష్ ఆసుపత్రి ఒంగోలు బ్రాంచ్ సీఈవో డాక్టర్ అల్లూరి నితిన్, గైనకాలజీ డాక్టర్ ప్రతిమ పాల్గొన్నారు. రిసోర్స్ పర్సన్లు తమ గ్రూపులకు సంబంధించిన వివరాలు, లావాదేవీలను పుస్తకాలలో కాకుండా నేరుగా ఈ ట్యాబ్ లలో నమోదు చేయాల్సి ఉంటుందని మెప్మా పీ.డి. చెప్పారు. తద్వారా ఆ వివరాలు ముఖ్యమంత్రి డాష్ బోర్డుకు అనుసంధానం అవుతాయన్నారు.





**రాష్ట్రంలోనే తొలిసారిగా... :** ఆస్టర్ రమేష్ యాజమాన్యం, మెప్మా మధ్య ఈ కార్యక్రమంలో ఒక ప్రత్యేక అవగాహన ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం మెప్మా మహిళలకు అన్ని మున్సిపాలిటీలలో ప్రత్యేక ఉచిత వైద్య శిబిరాలను ఆస్టర్ రమేష్ ఆసుపత్రి వైద్యులు;నిర్వహిస్తారు. చికిత్స అవసరమైన వారికి ఆయా కేసులను బట్టి 20 శాతం వరకు ఫీజులో రాయితీ ఇస్తారు. మెప్మా మహిళల కుటుంబసభ్యులు చదువుకున్నట్లయితే వారి అర్హతను బట్టి తమ ఆసుపత్రిలో ఉద్యోగ అవకాశాలను కూడా కల్పిస్తారు. రాష్ట్రంలోనే తొలిసారిగా ప్రకాశం జిల్లాలో ఒక ప్రైవేటు ఆసుపత్రితో ఈ తరహా ఒప్పందం జరిగింది.

**మా అమ్మ కూడా ఎస్. హెచ్. జి. లీడర్... :** ఈ సందర్భంగా కలెక్టర్ గోపాలకృష్ణ మాట్లాడుతూ తన తల్లి కూడా స్వయం సహాయక సంఘ (ఎస్ .హెచ్. జి.) లీడర్ అని చెప్పారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగానూ సాధికారత సాధించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం 20 ఏళ్ల క్రితమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకున్నారని ఆయన గుర్తు చేశారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా మహిళలు అన్ని రంగాల్లోనూ ముందడుగు వేసేలా రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటున్నట్లు తెలిపారు.

**గౌరవము ... గుర్తింపు... :** మహిళలకు గౌరవంతో పాటు ప్రత్యేక గుర్తింపు కూడా ఉండాలన్నది రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు చెప్పారు. ఎన్టీ రామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే మహిళలకు ఆస్తిలో వాటా వచ్చేలా చర్యలు తీసుకున్నట్లు గుర్తు చేశారు. అనంతరం మహిళల ఆర్థిక స్వావలంబన కోసం నారా చంద్రబాబు నాయుడు కృషి చేశారని చెప్పారు. ఆయన కృషికి నిదర్శనమే నేడు స్వయం సహాయక సంఘాల మహిళల విజయాలు అని వ్యాఖ్యానించారు. ఎస్ హెచ్ జి మహిళలు 10 మందికి ఉపయోగపడేలా ఉండాలని, జిల్లాను అన్ని రంగాల్లోనూ ముందుకు తీసుకువెళ్లాలని ఆయన సూచించారు. తద్వారా సమాజంలో ఎస్ హెచ్ జి మహిళకు గౌరవం పెరుగుతుందన్నారు. పీ -4 పథకం;;కింద లబ్ధి పొందేందుకు ఒంగోలు నియోజకవర్గంలో 10,700 బంగారు కుటుంబాలను గుర్తించినట్లు చెప్పారు. ఆయా కుటుంబాలు అన్ని విధాల అభివృద్ధి చెందేలా మెప్మా ఆర్పీలు తమ వంతు సహకారం అందించాలని ఆయన పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా పనిచేయాలని ఎమ్మెల్యే చెప్పారు. విద్యార్థులు దుర్వ్యసనాలకు బానిసలు కాకుండా చదువుకునేలా విద్యా వ్యవస్థలో పలు మార్పులు తీసుకువచ్చి రాష్ట్ర ప్రభుత్వం బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. నూతన యూనిఫారం, మెరుగ్గా తల్లికి వందనం,;నాణ్యమైన భోజనం వంటివి ఇందులో భాగమేనని తెలిపారు. ఆయా బంగారు కుటుంబాలకు ప్రభుత్వం తరఫునుంచి, అదేవిధంగా మార్గదర్శకుల నుంచి కూడా అందే అవకాశం ఉన్న సహాయాన్ని వివరించాలని అన్నారు. ఒక్కొక్కటి సుమారు 30 వేల రూపాయల విలువైన ట్యాబ్ ను ఆర్.పీ. లకు ప్రభుత్వం అందిస్తున్నట్లు చెప్పారు. అదేవిధంగా డిగ్రీ విద్యార్హత కలిగిన డిజి లక్ష్మి లకు కూడా కామన్ సర్వీస్ సెంటర్ల ( సి .ఎస్. సి) లు మాదిరిగా సేవలు అందిస్తూ మరింత ఆదాయం పొందేలా బయోమెట్రిక్ పరికరాలను కూడా ఇస్తున్నామన్నారు. టెక్నాలజీని అందిపుచ్చుకొని పనిచేయాలని ఆర్. పి. లకు ఆయన పిలుపునిచ్చారు. ఎలాంటి సహకారం;కావాలన్నా వ్యక్తిగతంగా తాను అండగా ఉంటానని,;;ప్రభుత్వం నుంచి కూడా అవసరమైన సహాయం అందేలా చూస్తానని మెప్మా కు ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. డాక్టర్ అల్లూరి నితిన్ మాట్లాడుతూ తమ ఆసుపత్రి ద్వారా అందించే వైద్య సదుపాయాలను, రాయితీల వివరాలను వెల్లడించారు. ఆరోగ్యం పట్ల,;;ముఖ్యంగా మహిళలకు వచ్చే సమస్యల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తల గురించి డాక్టర్ ప్రతిమ ఈ సందర్భంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మెప్మా ఐ.బి. ఫణి కుమారి, బి.ఎల్ . రాణి, ఏవో వినీల్ కుమార్, మెప్మా జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు భారతి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎంపీ మాగుంట, ఎమ్మెల్యే ముత్తుముల





**గిద్దలూరు పెన్ పవర్ జులై 5**

గిద్దలూరు పట్టణంలోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో శనివారం నాడు ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసుల రెడ్డి , గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గిద్దలూరు పర్యటనకు విచ్చేసిన ఎంపీ మాగుంటకు మొదటగా పట్టణ ఆర్యవైశ్య సోదరులు ఘన స్వాగతం పలికారు. ఆలయంలో పూజలు నిర్వహించిన ఎంపీ, ఎమ్మెల్యే లు, ఆర్యవైశ్య సోదరుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎంపీ మాగుంట మాట్లాడుతూ ఆర్యవైశ్య సోదరుల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని, తమకు ఏ సమస్య వచ్చిన పరిష్కారం చేస్తామన్నారు. అనంతరం ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ ఆర్యవైశ్య సోదరులంతా తన కుటుంబ సభ్యులని, చిన్నప్పటి నుంచి అన్నదమ్ముల వలె పెరిగామని, ఒక ఇంటి సభ్యుల వలె ఉన్నామని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం ఆర్యవైశ్య సోదరుల అభ్యున్నతికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘ పెద్దలు గిద్దలూరు పట్టణంలో ఆర్యవైశ్యలకు స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని ఎంపీ, ఎమ్మెల్యే లకు తెలుపగా గిద్దలూరు పట్టణంలో స్థలం కేటీయిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సోదరులు ఎంపీ మాగుంటకు, ఎమ్మెల్యే ముత్తుములకు ప్రత్యేక ధన్యవాదములు తెలియచేశారు.

## క్యాన్సర్ వ్యాధిపై ఉచిత వైద్య శిబిరం



**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, జూలై 5**

హెచ్‌సిజి ఎంఎన్ఆర్ క్యాన్సర్ హాస్పిటల్, జనని ఛారిటబుల్ ట్రస్ట్ నందు ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం నిర్వహించారు. కనిగిరి శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ఈవైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈశిబిరంలో క్యాన్సర్ వైద్యనిపుణులు డా. ఆళ్ళ దీప్తి సుమారు ఇరవై మంది క్యాన్సర్ రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించగా, వీరిలో తొమ్మిది మందికి క్యాన్సర్ పరీక్షలు చేసి నలుగురిని మేరుగైన వైద్య చికిత్సల కోసం హెచ్‌సిజి ఎంఎన్ఆర్ క్యాన్సర్ హాస్పిటల్ కు సిఫారస్ చేసారు. డాక్టర్ దీప్తి మాట్లాడుతు ఎన్టీఆర్ వైద్య సేవా పథకం ద్వారా క్యాన్సర్ సెంటర్ ఒంగోలు నందు ఉచిత వైద్యం చేయడం జరుగుతుందనీ, కనిగిరి పరిసర ప్రాంత ప్రజలు అందరూ ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## కనిగిరి నియోజకవర్గంను అభివృద్ధి పథంలో నిలబెట్టాలి

**శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్రనరసింహారెడ్డి**



**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, జూలై 5**

వినూత్నమైన ఆలోచనలతో పరిశ్రమలు స్థాపించి ఉన్నత స్థాయికి ఎదగాలని శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. కనిగిరి నియోజకవర్గాన్ని పరిశ్రమల అభివృద్ధిలో అగ్రపథంలో నిలిపే విధంగా అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని అన్నారు. శనివారం అమరావతి గ్రౌండ్స్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో మెప్మా రిసోర్స్ పర్సన్స్, డిజె లక్ష్మిలకు ట్యాబ్‌లు, బయోమెట్రిక్ మెషిన్లను శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్రనరసింహారెడ్డి చేతుల మీదుగా అందజేశారు. రిసోర్స్ పర్సన్స్ తమ బాధ్యతలను సమర్థంగా నిర్వర్తించి, మంచి గుర్తింపు పొందాలి. కృషి, నిబద్ధత వల్లనే మన నియోజకవర్గం రాష్ట్రంలో గుర్తింపు పొందుతుంది. సృజనాత్మక ఆలోచనలు తీసుకొచ్చి స్వయంసంపన్నులు కావాలని అన్నారు. కార్యక్రమంలో మెప్మా పీడీ పొట్లూరి శ్రీహరి, సిఓ రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన బాలికలు విద్యలో రాణించాలి

**జటీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ గూడూరి ఎరీక్షన్ బాబు**




**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెనపవర్ జులై 5**

ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం గిరిజన విద్యార్థిని విద్యార్థుల విద్యకు పెద్దాపీట వేసిందని అందుకే గిరిజన బాలికలు విద్యను మధ్యలో ఆపకుండా వారు చదువుకునేందుకు వసతి గృహం ఏర్పాటు చేసిందని టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఎరీక్షన్ బాబు అన్నారు. శనివారం మాచర్ల రోడ్డులో నూతన గిరిజన కళాశాల బాలికల వసతి గృహాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా గూడూరి ఎరీక్షన్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్య వ్యవస్థలో ఎన్నో సమూల మార్పులు తెచ్చారని,విద్య వెలుగులు అందరికి అందించేందుకు కృషి చేస్తున్నారని అన్నారు.గిరిజన బాలికలు ఎంతో తెలివిగలవారని వారికి అన్నివసతులు కల్పిస్తే ఉన్నత లక్ష్యాలకు చేరుకుంటారని అన్నారు. గిరిజన గూడెలలో విద్యార్థినులకు చదువుబాట పట్టించాలన్నారు. అనంతరం డొక్కా సీతమ్మ మధ్యాహ్నభోజన పథకాన్ని పరిశీలించి నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో 15,485 కోట్లు ప్రజలపై భారం

### పెంచిన విద్యుత్ సర్దుబాటు చార్జీలను తగ్గించాలి.

### స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఉపసంహరించుకోవాలి.

**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెనపవర్ జులై 5**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది పాలనలోనే రాష్ట్ర ప్రజలపై విద్యుత్ సర్దుబాటు ఛార్జిల పేరుతొ రూ. 15,485 కోట్ల రూపాయలు భారం మోపిందని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య అన్నారు.పెంచిన విద్యుత్తు సర్దుబాటు చార్జీలను తగ్గించి, స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఉపసంహరించుకొని, అదానీతో జరిగిన విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని కోరుతూ, శనివారం భారత కమ్యూనిస్ట్ పార్టీ పిలుపుతో యర్రగొండపాలెం విద్యుత్ శాఖ ఏఈ అల్లూరయ్య కు వినతి పత్రం అందజేశారు. అంతేగాక గృహాలకు స్మార్ట్ మీటర్లను బిగించేందుకు కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నదన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలకు తిలోదకాలు ఇచ్చి విద్యుత్ చార్జీల భారాలను మోపటం ప్రజలను దారుణంగా మోసగించడమేనని అన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు ప్రతిపక్షంలో ఉండగా విద్యుత్ చార్జీల పెంపుదలను తీవ్రంగా వ్యతిరేకించారని. స్మార్ట్ మీటర్ల ఏర్పాటును అడ్డుకోవాలని, అవసరమైతే పగలగొట్టాలని సూచించారు. ఆదానీతో జరిగిన సోలార్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గత ఎన్నికల సందర్భంగా తాము అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని, స్మార్ట్ మీటర్ల ఏర్పాటును రద్దు చేస్తామని, అక్రమంగా జరిగిన సోలార్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేస్తామని హామీ ఇచ్చారని. కాని రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన ఏడాది కాలంలో 4 సార్లు విద్యుత్ చార్జీల భారాలను వినియోగదారులపై



మోపారని అన్నారు.గృహ వినియోగాలకు సంబంధించి విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగించేందుకు సిద్ధమయ్యారని. గత జగన్మోహన్రెడ్డి ప్రభుత్వం ఆదానీతో చేసుకున్న ఒప్పందాల వల్ల రానున్న 25 ఏళ్లపాటు దాదాపు ఒక లక్షా పదివేల కోట్ల రూపాయల భారం ప్రజలపై పడుతుందన్నారు. ఈ ఒప్పందాలపై కూటమి ప్రభుత్వం కనీసం సమీక్షగాని, కనీసం నోరు మెదపడంగానీ చేయడం లేదన్నారు. ఆయన వెంట సీపీఐ సీనియర్ నాయకులు టీసీహెచ్ చెన్నయ్య, మండల కార్యదర్శి మన్నె సాంబశివరావు, మొగిలి వెంకటేశ్వర్లు, వై వెంకట శివయ్య, నక్కా తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పొదిలి ఆర్టీసీ డిపోలో పరిశుభ్రత భేష్!

**ఆర్టీసీ జోనల్ చైర్మన్ సురేష్ రెడ్డి**



**పొదిలి, పెన్ పవర్, జూలై 5**

పొదిలి ఆర్టీసీ డిపో పరిశుభ్రత పరంగా భేషుగ్గా ఉందని ఆర్టీసీ నెల్లూరు జోనల్ చైర్మన్ ఎస్ సురేష్ రెడ్డి చెప్పారు శనివారం నాడు ఆయన పొదిలి ఆర్టీసీ డిపోను అకస్మికంగా సందర్శించారు ఈ సందర్భంగా ఆయన డిపోలోని గ్యారేజీ ను పరిశీలించారు అలాగే అక్కడ బస్సుల శుభ్రతను క్షుణ్ణంగా పరిశీలించిన చైర్మన్ సురేష్ రెడ్డి వాషింగ్ కాంట్రాక్ట్ నిర్వహిస్తున్న మాజీ ఆర్టీసీ ఉద్యోగి అయినా బత్తిన వెంకటేశ్వరరావును ప్రత్యేకంగా కొనియాడారు అలాగే కాంట్రాక్టర్ వెంకటేశ్వరరావును శాలువతో సత్కరించి, ప్రత్యేకంగా అభినందించారు వెంకటేశ్వరరావు లాంటి పని పట్ల నిబద్ధత తో వ్యవహరించే వ్యక్తుల వల్ల ఆర్టీసీ సంస్థ ప్రయాణికులకు పరిశుభ్రతమైన రవాణా సౌకర్యాలు అందించవచ్చని చైర్మన్ సురేష్ రెడ్డి అభిప్రాయపడ్డారు ఈ కార్యక్రమంలో పొదిలి ఆర్టీసీ డిపో మేనేజర్ వి శంకర్రావు, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి, బిజెపి నాయకులు మాకినేని అమరశింహం తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్య రానివ్వద్దు

### - కొండపి నియోజకవర్గంలో కొత్త బీటీ రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయండి

### - అధికారులకు మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ఆదేశం



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 05**

కొండపి నియోజకవర్గంలో నూతన బీటీ రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ఆదేశించారు. శనివారం నాడు ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం తూర్పునాయుడుపాలెం లోని క్యాంపు కార్యాలయంలో కొండపి నియోజకవర్గ పంచాయతీ రాజ్, ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులతో విడివిడిగా మంత్రి డా. స్వామి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో త్రాగునీరు, పారిశుధ్యం, రహదారులు తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా చూడాలన్నారు. అవసరమైన చోట కొత్తగా బోర్లు వేయించాలన్నారు. రామతీర్థం నుంచి మర్రిపూడి మండలంలోని పలు గ్రామాలకు త్రాగునీటి సరఫరాపై అధికారులతో మంత్రి సుదీర్ఘంగా చర్చించారు. గ్రామాల్లో పరిశుభ్రత పారిశుధ్యానికి పెద్ద పీట వేయాలని డయేరియా ప్రబలకుండాల జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. నియోజకవర్గంలోని గ్రామాల్లో నూతన బీటీ రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అధికారులను ఆదేశించారు.

## ప్రతి ఇంటికి అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించాలి



**సి ఎస్ పురం,పెన్ పవర్ జులై 5**

కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తయిన సందర్భంగా అమలు చేసిన ప్రభుత్వ పథకాలతో పాటు జరిగిన అభివృద్ధి సుపరిపాలనను నాయకులు ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం సాధించిన అభివృద్ధిపై అమలు చేసిన పథకాలపై వివరించి వారి అభిప్రాయాలను సేకరించి టిడిపి మై యాప్ లో పొందుపరచాలని మండల పార్టీ అధ్యక్షులు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య తెలిపారు శనివారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గ్రామ పార్టీ అధ్యక్షులు బూత్ ఇంచార్జ్ లతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలతో పాటు అనేక పథకాలను అమలు చేసి ప్రజల మన్ననలను పొందాయని కావున నాయకులు తమ తమగ్రామాల్లో ఇంటింటికి తిరిగి జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు జరగవలసిన జరగబోయే కార్యక్రమాలు ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని వారు సూచించారు కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో ప్రజా శ్రేయస్సు లక్ష్యంగా పని చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు సర్పంచ్ శ్రీ రామ్ పద్మావతి, నాయకులు ఎన్ సి మాలకొండయ్య, బొబ్బూరి రమేష్, కృష్ణంరాజు, పునుగుపాటి రవికుమార్, చెరుకుపల్లి వెంకటరెడ్డి,చావా చంద్రశేఖర్, వెంకటకొండయ్య, బత్తుల వెంకటాద్రి, దర్శి గుంట్ల ఆదినారాయణ, చావా చంద్రశేఖర్, వెంకటస్వామి,రేగులచెలక సర్పంచ్ బత్తుల రమణయ్య, నన్నసాని వరయ్య, ఇండ్ల లక్ష్మణ, దర్శి ఆదినారాయణ, చందలూరి బాలకాశయ్య, ఓం శివయ్య, కాశయ్య, నాగూర్, మహబూబ్ భాషా, మాదినేని శ్రీనివాసులు, పులి రాజశేఖర్ అన్ని గ్రామాల బూత్ ఇంచార్జ్ లు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

## చలో ఒంగోలు

**పెన్ పవర్ కంభం జులై 5:**

జులై 7న ఒంగోలులో నిర్వహించ తలపెట్టిన ఎమ్మార్పీఎస్ విజయోత్సవ మహాసభకు తరలి రావాలని జిల్లా ఎమ్మార్పీఎస్ కార్యదర్శి ఎన్. జయరాజ్ పిలుపునిచ్చారు .కంభం మండలంలోని ఎర్రబాలెం గ్రామంలో కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంతో వర్గీకరణ సాధించామని ఎమ్మార్పీఎస్ 31 వ సంవత్సర ఆవిర్భావ దినోత్సవం విజయోత్సవ మహాసభను ఒంగోలులో నిర్వహిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాది గారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ సభకు మాదిగ మరియు ఉప



కులాల ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ తరంలో మాదిగల భవిష్యత్ కార్యాచరణను ఏర్పాటు చేయబోతున్నాని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు భాస్కర్ శ్రీకాంత్ రాజు ప్రసన్నకుమార్ బాబు ప్రకాష్ నాగయ్య గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# టంగుటూరు పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ






**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 05**

పోలీస్ స్టేషన్ స్థితిగతులు, సిబ్బంది పని తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించడానికి టంగుటూరు పియస్ ను శనివారం జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ ఆకస్మికంగా సందర్శించి పోలీస్ స్టేషన్ ఆవరణాన్ని,గదులను, రిసెప్షన్ కౌంటర్, స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకున్నారని,ఇలానే కొనసాగించాలన్నారు. స్టేషన్ నిర్వహణ రికార్డులు, పట్టుబడిన ద్విచక్ర వాహనాలు ఇతర వస్తువులు తనిఖీ చేసి వాటిని త్వరగా డిస్పోజల్ చేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో లా అండ్ ఆర్డర్, నేర నివారణ వ్యూహాలపై తీసుకుంటున్న చర్యలపై అధికారులను ఆరా తీసి పలు సూచనలు చేసారు. పోలీస్ స్టేషన్ లో పెండింగ్ కేసుల వివరాలు తెలుసుకొని వాటిని త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయాలన్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే వారి నుండి ఫిర్యాదులు స్వీకరించాలని, వారితో మర్యాదగా, గౌరవంగా నడుచుకోవాలన్నారు. ప్రతి ఫిర్యాదు పై వెంటనే త్వరితగతిన స్పందించి, ప్రాథమిక విచారణను వేగంగా నిర్వహించి బాధితులకు భరోసా కల్పించాలని ఆదేశించారు. ఫిర్యాదుల స్వీకరణ, కేసుల నమోదులో ఎలాంటి జాప్యం ఉండవద్దని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. స్టేషన్లో పని చేస్తున్న సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. ఈ ఆకస్మిక తనిఖీలో జిల్లా ఎస్పీ వెంట ఎస్బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, సింగరాయకొండ సిఐ హాజరత్తయ్య, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పాండురంగారావు, టంగుటూరి ఎస్సై నాగమల్లేశ్వరరావు, సిబ్బంది ఉన్నారు.

## తల్లి పేరుతో విద్యార్థులు మొక్కలు నాటాలి

### మండల విద్యాశాఖాధికారి కొండారెడ్డి

**సి ఎస్ పురం, పెన్ పవర్ జులై 5**

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులందరూ వారి తల్లి పేరిట ఒక మొక్కను నాటించాలని ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించాలని మండల విద్యాశాఖ అధికారి రాజాల కొండారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి పరిరక్షణలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని కోరారు విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఉపాధ్యాయులు మొక్కల ఇండెంట్ పెట్టాలని ,మెగా తల్లిదండ్రుల సమావేశం నాడు విద్యార్థులతో మొక్క లు నాటించాలని సూచించారు ఈ విధమైన కార్యక్రమాలు పిల్లల్లో బాధ్యతను పెంపొందిస్తాయని పర్యావరణ రక్షణలో భాగస్వాములయ్యేలా చేస్తాయని తెలిపారు మొక్కలను పరిరక్షిస్తూ వాటిని పెద్ద చెట్లుగా తీర్చిదిద్దితే భవిష్యత్తు తరం ఆరోగ్యంగా ఉంటుందని ప్రతి ఒక్కరికి సూచించాలని తెలిపారు విద్యార్థులు మొక్కలను బాధ్యతగా పెంచేటట్లు చూసి విద్యార్థులను గ్రీన్ అంబాసిడర్ల గా తయారుచేసిన తదుపరి ప్రభుత్వము విద్యార్థులకు గ్రీన్ పాస్ పోర్టులు ఇస్తుందని తెలిపారు మోడల్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల ప్రవేశాల సంఖ్యను పెంచాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు నాణ్యమైన గుణాత్మక విద్య అందించడమే లక్ష్యంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు మెగా తల్లిదండ్రుల సమావేశం రోజు విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకు కూడా మధ్యాహ్న భోజనం అందించాలని, మధ్యాహ్న భోజనం కొరకు ప్రత్యేకంగా బడ్జెట్ విడుదల అయిందని ప్రధానోపాధ్యాయులకు తెలిపారు.

## సి ఎస్ పురం పోలీస్ స్టేషన్‌ని తనిఖీ చేసిన ఎస్పీ ఏ ఆర్ దామోదర్






**సి ఎస్ పురం,పెన్ పవర్ జులై 5**

మండల కేంద్రమైన సియస్ పురం లోని పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ శనివారం అకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పోలీస్ క్వార్టర్స్ ని పరిశీలించారు అనంతరం స్టేషన్ లోని రికార్డులను పరిశీలించారు సిబ్బందిని పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు అలాగే స్టేషన్ పరిధిలోని వివాదాలు శాంతి భద్రతలను గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ లోని పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించి పలు సూచనలు చేశారు శాంతిభద్రతల విషయంలో రాజీ పడవద్దని పోలీస్ సిబ్బందికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు వీరి వెంట కనిగిరి డిఎస్పి సాయి ఈశ్వర్ యశ్వంత్ పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం భీమా నాయక్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ కె రాఘవేంద్ర స్థానిక పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నెమలి గుండ్ల రంగడిని దర్శించుకున్న ఎంపీ మాగుంట, ముత్తుముల





**గిద్దలూరు పెన్ పవర్ జులై 5**

రాచర్ల మండలం, జే.పి. చెరువు గ్రామసమీపంలో ప్రకృతి సౌందర్యాలకు ఆలవాలమై గోవిందా నామాలతో మారుమ్రోగే నల్లమల కీకారణ్యంలో లో వెలసిన శ్రీ నెమిలిగండ్ల రంగనాయక స్వామి ని ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోకరెడ్డి స్వామికి ప్రీతిపాత్రమైన శనివారం నాడు దర్శించుకొని నెమలిగుండ్ల రంగడి కి ప్రత్యేక పూజాలు నిర్వహించారు . ఆలయ అర్చకులు సత్యనారాయణ ఆచార్యులు ఎంపీ ఎమ్మెల్యే లకు స్వామి వారి తీర్థ, ప్రసాదాల నొసంగి నెమలి ఈకలతో స్వామి వారి ఆసుశీస్సులు అందజేశారు అనంతరం స్వామి వారి శేషవస్త్రం బహుకరించి వేదాఆశీస్సులు అందజేశారు. అంతకు మునుపు ఎంపీ మాగుంట , ఎమ్మెల్యేముత్తుముల లు స్వామివారి నెమలిగుండం ను దర్శించుకొని స్వామి వారి దర్శనానికి వెళ్లారు ఈసందర్భంగా వేద పండితులు అలయమర్యాదలతో పూర్ణ కుంభం తో స్వాగతం పలికారు. నెమలి గుండ్లరంగడి దర్శనఅంతరం లచ్చుమ్మ పేటలో వెలసి న లక్షమమ్మను దర్శించుకొని అర్చించి మ్రొక్కులు చెల్లించుకున్నారు. ఈసందర్భంగా ఆలయకమిటీ సభ్యులతో సమావేశమై ఆలయ అభివృద్ధి కార్యక్రమాలగురించి చర్చించారు. శనివారం మాత్రమే భక్తులు పెద్దసంఖ్యలో తరలి వచ్చే ఈ ఆలయంలో భక్తుల సౌకర్యాల కల్పించే దానిపై , ఆలయ ప్రాశస్త్యం గూర్చి ఎమ్మెల్యే అశోకరెడ్డి ఎంపీ మాస్గుంటకు వివరించారు. ఇక్కడ జరగాల్సిన అభివృద్ధిని కూడా వివరించారు. ఈసమమావేశం లో ఆలయకమిటీ సభ్యులు , జేపీ చెరువు గ్రామపెద్దలు, తెలుగుదేశం శ్రేణులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో ఉత్సాహంగా సాగిన పగలు సరిగేసు వేడుకలు

వాతావరణం అనుకూలించటంతో భక్తులతో నుండి కళకళలాడిన పీర్ల చావిడుల ప్రాంగణాలు.
అగ్నిగుండంలోని నిప్పు కణాలపై నడిచి భక్తిని చాటుకున్న యువభక్తులు.






**కొమరోలు పెన్ పవర్ జులై 5**

కొమరోలు లోని రెండు పీర్ల చావిడిలలో మొహరం పర్వదిన వేడుకల సందర్భంగా శనివారం నిర్వహించిన పగలు సరిగేసు వేడుకలు ప్రశాంత వాతావరణంలో ఉల్లాసంగా ఉత్సాహంగా, భక్తిశ్రద్ధలతో సాగాయి. మొహరం పర్వదిన వేడుకలు మండలంలోని పలు గ్రామాలలో ఉత్సాహంగా సాగుతున్నాయి అయితే గత మూడు రోజులుగా సాయంత్రం వేళల్లో వర్షాలు కురుస్తున్నందువల్ల వేడుకలకు కొంత అంతరాయం కలుగుతూ వచ్చింది .శుక్రవారం సాయంత్రం ఏడు గంటల నుంచి గంట పాటు ఒక మోస్తరు వర్షం కురవడంతో చిన్న సరిజేసి వేడుకలకు కొంత అవరోధం కలిగింది .అయితే రాత్రి 9 గంటల నుంచి వాతావరణం అనుకూలించడంతో పది గంటల నుంచి పీర్లను పీర్ల చావిడిల నుంచి వెలికి తీసి మేళతాళాలతో పురవీధులలో ఊరేగింపు నిర్వహించారు. కాగా శనివారం పగలు సరిగేసు సందర్భంగా కూడా వర్షం కురుస్తుందని ఆందోళన చెందిన ముజావర్లకు, భక్తులకు వరుణ దేవుడు కరుణించడంతో కొంత ఊరట కలిగింది. సాయంత్రం 6 గంటల నుంచి పగలు సరిగేసు వేడుకలు ప్రారంభమయ్యాయి. వాతావరణం అనుకూలించి ప్రశాంతంగా మారడంతో పీర్ల చావిడీల ప్రాంగణాలు భక్తజన సందోహంతో నిండిపోయాయి. ఆ సందర్భంగా పీర్లను గుమ్మటాలతో, షేరాలతో అలంకరించి వెలుపలికి తీయగా పలువురు యువభక్తులు పేర్లను ఎత్తుకొని అగ్నిగుండం చుట్టూ ప్రదర్శనలు చేశారు .కొందరు యువభక్తులు అగ్నిగుండంలోని నిప్పుకణాలపై నడిచి తమ భక్తిని చాటుకోగా, మరికొందరు నిప్పు కణాల మీదుగా అటు ఇటు పరిగెత్తారు. అనంతరం మేళతాళాలతో పీర్లతో పురవీధులలో ఊరేగింపు నిర్వహించారు. ఆ సందర్భంగా భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. ఆదివారం నిర్వహించనున్న పెద్ద సరిగేసు, సోమవారం నిర్వహించనున్న షహదత్ సందర్భంగా కూడా వరుణ దేవుడు కరుణించి ప్రశాంత వాతావరణం కల్పించి మొహరం పండుగ వేడుకలు ఆనంద ఉత్సవాలతో భక్తి శ్రద్ధలతో ఘనంగా జరిగేందుకు సహకరించాలని ముజావర్లు, భక్తులు కోరుతున్నారు.

## పొదిలిలో ఆర్టీసీ జోనల్ మేనేజర్‌కు ఘన సన్మానం




**పొదిలి, పెన్ పవర్, జూలై 5**

పొదిలిలో ఆర్టీసీ నెల్లూరు జోనల్ మేనేజర్ ఎస్ సురేష్ రెడ్డికి ఘన సన్మానం జరిగింది ఆయన శనివారం నాడు స్థానిక ఆర్టీసీ డిపోను ఆకస్మికంగా సందర్శించారు ఈ సందర్భంగా పొదిలి ఆర్టీసీ డిపో ఎంప్లాయిస్ యూనియన్ తరపున గౌరవాధ్యక్షులు ముల్లా షరీఫ్, కార్యదర్శి పి ఓబులేషులు జోనల్ మేనేజర్ సురేష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు ముందుగా ఆయనకు శాలువా కప్పి సన్మానించారు ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కే వెంకట్రావు, జి బ్రహ్మయ్య, ఎస్.కె జలీల్, సాంబశివరావు, బి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## *6వ తేదీన రెడ్డిచర్ల, బ్రాహ్మణ పల్లె గ్రామపంచాయతీలోని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేత.*



**కొమరోలు పెన్ పవర్ జులై 5**

కొమరోలు మండలంలోని రెడ్డిచెర్ల, బ్రాహ్మణపల్లె గ్రామపంచాయతీలోని గ్రామాలకు ఈనెల ఆరవ తేదీన ఉదయం 8 గంటల నుంచి 11:30 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లుగా కొమరోలు విద్యుత్ శాఖ ఏఈ ఎం శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో ఆర్డీఎస్ఎస్ పథకం కింద కొత్త లైన్లు ఏర్పాటు కార్యక్రమాలు చురుకుగా సాగుతున్నాయని, అందులో భాగంగా ఈనెల ఆరవ తేదీ ఆదివారం రెడ్డి చర్ల ,బ్రాహ్మణపల్లె పంచాయతీలలో కొత్త లైన్లు ఏర్పాటు కార్యక్రమాలు చేపట్టనున్నామని ఆయన చెప్పారు .అందువల్ల రెడ్డి చర్ల, బ్రాహ్మణపల్లి గ్రామపంచాయతీలలోని గ్రామాలకు విద్యుత్ సరఫరాను నిలిపివేయవలసి వస్తున్నదని ఆయన వివరించారు కావున సదరు రెండు పంచాయతీలలోని విద్యుత్ వినియోగదారులు ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసుకొని విద్యుత్ శాఖకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## మాలకొండ ఆదాయం రూ 10,24,526



**వలేటివారిపాలెం పెన్ పవర్ జూలై 5**

అయ్యవారిపల్లి పంచాయతీ పరిధిలోని మాలకొండ లో వెలిసియున్న శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి వారికి శనివారం భక్తుల నుండి వివిధ రూపాల ద్వారా రూ 10,24,526 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్ చంద్రశేఖర్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. అష్టోత్తరం ద్వారా రూ 5,850, కుంకుమార్చన ద్వారా రూ 20,600, తలనీలాల ద్వారా 43,100 , వాహన పూజలు ద్వారా రూ 4,820 వచ్చింది. స్వామి వారిని ప్రత్యేక దర్శనం ద్వారా 2, 852 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వారి వద్ద నుంచి రూ 2,85,200 ఆదాయం వచ్చినట్లు తెలిపారు. స్థల పురాణం పుస్తకాల నుండి 680, రూము అద్దెలు 34,620, కవర్లు అమ్మకం ద్వారా 6000 మరియు లడ్డు ప్రసాదం ద్వారా 2,07,085 , అన్నదాన విరాళాలు 4,06,511 , ఇతర విరాళాలు 10, 000 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్ చంద్రశేఖర్ తెలిపారు. ఆలయ అర్చకులు గౌరి శంకర్ నృసింహ చార్యులు స్వామివారిని అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## పామూరులో వారాహి మాత వేడుకలు

**పామూరు, పెన్ పవర్, జూలై05**

వారాహి మాత వేడుకలను స్థానిక కనిగిరి రోడ్ లోని అత్యంత పురాతమైన కోనేరు వారి శివాలయం లో శనివారం వారాహి నవరాత్రుల్లో భాగంగా ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా వేడుకలను ఘనంగా నిర్వహించారు. గత వారాహి అమ్మవారు 9 రోజుల పాటు ప్రత్యేక పూజ పూజా కార్యక్రమాలు నిర్వహించి వివిధ అలంకరణతో భక్తులకి దర్శనమిచ్చింది . అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను మరియు అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మా, ఆవుల ఆంజనేయులు, శ్రీరామ్ సురేష్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు డెంగ్యూ పై అవగాహన కార్యక్రమం






**పెద్ద దోర్నాల పెన్ పవర్ జూలై 5**

మండల పరిధిలోని రామచంద్ర కోట. జిల్లా పరిషత్ వై చెర్లోపల్లి ప్రాథమిక పాఠశాల చిలక చర్ల ప్రాథమిక పాఠశాల శనివారం విద్యార్థులకు డెంగ్యూ పై అవగాహన కార్యక్రమం ర్యాలీ శనివారం జరిగింది. మలేరియా సూపర్వైజర్ కందుల ఇజ్రాయేల్ ఎం పి హెచ్ ఎ జెడ్ వెంకటేశ్వర రెడ్డి ఎం పి హెచ్ ఎ బూదాల విల్సన్ లు మాట్లాడుతూ భోజనానికి ముందు విద్యార్థులు చేతులు శుభ్రంగా కడుక్కోవాలి అన్నారు. ప్రతిరోజు వేలకు లేసి చదువుకోవాలన్నారు. క్రమశిక్షణ తో మెల్లగా అన్నారు. స్కూలు పరిసర ప్రాంతాలను శుభ్రపరచుకోవాలన్నారు. నీరు నిలువ లేకుండా చూసుకోవాలన్నారు. చెంచు గిరిజనులు ప్రతి ఒక్కరు దోమలు కుట్టకుండా దోమతెరలు వాడాలన్నారు. కొబ్బరి బోండాలలో టైర్లలో నీరు లేకుండా చూసుకోవాలన్నారు. జ్వరం వచ్చినప్పుడు వెంటనే డాక్టరుచేత పరీక్షలు చేయించుకొని డాక్టరు ఇచ్చిన మందులోనే వాడాలన్నారు. పరిశుభ్రంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రామచంద్ర కోట ప్రధానోపాధ్యాయుడు ఆశ కార్యకర్తలు విద్యార్థులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నల్ల గుంటలో మొహరం వేల దారుణ హత్య

**పాత కక్ష లా నేపథ్యంలో వ్యక్తి దారుణ హత్య**



**పెద్దదోర్నాల పెన్ పవర్ జూలై 5**

గత పాత కక్షల నేపథ్యంలో ఒక వ్యక్తిని కత్తులతో దాడి చేసి నరికిన సంఘటన మండలంలోని నల్లగుంట్ల గ్రామంలో శుక్రవారం రాత్రి జరిగింది. పోలీసుల కథనం ప్రకారం మండలంలోని నల్లగుంట్ల గ్రామానికి చెందిన భైరవబోయిన వెంకటేశ్వర్లు 37 సంవత్సరాలు అనె వ్యక్తిని పాత కక్షలు నేపథ్యంలో శుక్రవారం రాత్రి పీర్ల పండగ సందర్భంగా పీర్లు ఉత్సవాల్లో ఉండగా ప్రత్యర్థి వర్గం కత్తులతో నరికి చంపిన సంఘటన జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం ముద్దు వెంకటేశ్వర్లును, చంపిన కేసులో భైరవబోయిన వెంకటేశ్వర్లు ముద్దాయి ఆ హత్య కేసులో ప్రధాన నిందితుడు భైరబోయిన వెంకటేశ్వర్లు, పీర్ల పండుగ సందర్భంగా రాత్రి మొహరం పండుగ గ్రామ ఉత్సవం జరుగుతుండగా కాపు కాచిన ప్రత్యర్థి వర్గం భైరవబోయిన వెంకటేశ్వర్లు పై కత్తులతో దాడి చేసి నరికి చంపిన సంఘటన జరిగింది.. సమాచారం అందిన వెంటనే మార్కాపురం డిఎస్పి నాగరాజు ఎర్రగొండపాలెం సిఐ ప్రభాకర్ రావు, దోర్నాల ఎస్ఐ వి మహేష్, లు మాట్లాడుతూ పాత కక్షల నేపథ్యంలో. ఈ హత్య జరిగిందని, తెలిపారు. తన సిబ్బందితో సగదా స్థలానికి వెళ్లి పరిశీలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలియజేశారు.

# ఆర్ అండ్ బి ఇఇ గా టి. శ్రీనివాస రావు

**మార్కాపురం రూరల్ పెన్ పవర్ జూలై 5**

రహదారులు , భవనముల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఇఇ)గా తిరువీధుల శ్రీనివాస రావు నియమితులయ్యారు. ఆయన శనివారం తన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. డిప్యూటీ ఇంజినీరింగ్ గా పనిచేస్తూ పదోన్నతిపై ఇక్కడకు వచ్చారు. ఇఇ గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా శ్రీనివాసరావు ను ఆర్ అండ్ బి అధికారులు, సిబ్బంది కలసి శుభాకాంక్షలు తెలిపారు.



# ఆర్టీసీకి పూర్వ వైభవం తెస్తాం!

## ఆర్టీసీ జోనల్ చైర్మన్ సురేష్ రెడ్డి స్పష్టం







**పొదిలి, పెన్ పవర్, జూలై 5**

రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు ప్రయాణికులకు అన్ని విధాల మెరుగైన సౌకర్యాలు అందించడం ద్వారా పూర్వవైభవం తీసుకుని వస్తామని ఆర్టీసీ నెల్లూరు జోనల్ చైర్మన్ ఎస్ సురేష్ రెడ్డి చెప్పారు శనివారం నాడు ఆయన పొదిలి ఆర్టీసీ డిపోను అకస్మికంగా సందర్శించారు ఈ సందర్భంగా చైర్మన్ సురేష్ రెడ్డి బస్ స్టేషన్ ప్రాంతాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు బస్ స్టేషన్ లో ఉన్న వివిధ వ్యాపారాలను పరిశీలించిన ఆయన ప్రభుత్వం నిర్ణయించిన ధరలమేరకే ప్రజలకు తినుబండారాలతో పాటు వివిధ పదార్థాలను విక్రయించాలని ఆయన సూచించారు వ్యాపారాలు సక్రమమైన మార్గంలో జరిగే విధంగా చూడాల్సిందిగా ఆయన ట్రాఫిక్ విభాగపు అసిస్టెంట్ డిఎం ధనలక్ష్మిని ఆదేశించారు అలాగే బస్ స్టేషన్ లోని మరుగుదొడ్లను ఆయన పరిశీలించారు అక్కడ నీటి సరఫరా లేకపోవడంతో చైర్మన్ సురేష్ రెడ్డి అసహనం వ్యక్తం చేశారు నీటి సౌకర్యం అందుబాటులో ఉంచాలని ఆయన ఆర్టీసీ అధికారులను ఆదేశించారు అదేవిధంగా బస్ స్టేషన్ లోని ప్లాట్ ఫారం లలో నిలబడి ఉన్న బస్సుల్లో చైర్మన్ సురేష్ రెడ్డి ప్రవేశించి, బస్సులను పరిశీలించడంతోపాటు ప్రయాణికులతో మాట్లాడి పలు విషయాలను అడిగి



తెలుసుకున్నారు అనంతరం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ స్వచ్ఛభారత్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వచ్ఛ ఆంధ్ర తో పాటు స్వచ్ఛ ఆర్టీసీ అనే నినాదంతో ప్రజలకు రవాణా పరంగా మెరుగైన సౌకర్యాలు అందించే విధంగా అవసరమైన చర్యలను తీసుకుంటున్నామని చైర్మన్ సురేష్ రెడ్డి చెప్పారు పాత బస్సుల స్థానంలో నూతన బస్సులు ఏర్పాటు చేసేందుకు 500 కోట్ల వ్యయంతో కొత్త బస్సులను కొనుగోలు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని ఆయన చెప్పారు ప్రజలకు రవాణా పరంగా ఎక్కడ బస్సు సౌకర్యం కావాలన్నా, అందుకు ఆర్టీసీ అధికారులు పరిశీలించి అవసరమైన చర్యలను తీసుకోవాలని చైర్మన్ సురేష్ రెడ్డి ఆదేశించారు పొదిలి నుండి బొద్దు కూర పాడు గ్రామానికి బస్సులు లేకపోవడంతో ప్రజలు రవాణా పరంగా ఇబ్బందులు పడుతున్నారని పలువురు చైర్మన్ దృష్టికి తీసుకుని వెళ్ళగా, సానుకూలంగా స్పందించిన చైర్మన్ సురేష్ రెడ్డి వెంటనే ఈ విషయంపై అవసరమైన చర్యలు చేపట్టాల్సిందిగా డిపో మేనేజర్ శంకర్రావును ఆదేశించారు రవాణా పరంగా ప్రజలు ఎటువంటి ఇబ్బందులు పడకూడదన్నదే తమ ప్రధాన ఉద్దేశం అని ఆయన చెప్పారు ఈ కార్యక్రమంలో పొదిలి డిపో మేనేజర్ శంకర్రావు, అసిస్టెంట్ డిపో మేనేజర్ ధనలక్ష్మి, ట్రాఫిక్ విభాగపు ముల్లా షరీఫ్, శ్రీనివాసరావు, ఎస్ భాషా తో పాటు బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి, బిజెపి నాయకులు మాకినేని అమర సింహం, సీనియర్ బిజెపి నాయకులు మాగులూరి రామయ్య, చంద్రశేఖర్, తెలుగుదేశం నాయకులు బెల్లంకొండ విద్యాసంస్థల అధినేత డాక్టర్ బెల్లంకొండ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక లేబర్ కోడ్స్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గిద్దలూరు పట్టణంలో సిఐటియు సమ్మె జీప్ జాత ప్రచారం

**ముఠా, మునిసిపల్, ఆటో స్టాండ్ దగ్గర ప్రచారం చేస్తున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం రమేష్**

**గిద్దలూరు పెన్ పవర్ జూలై 5**

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం రమేష్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా తీసుకొచ్చి కార్మికులను బానిసలుగా మార్చేందుకు ప్రయత్నం చేస్తుందని ఎద్దేవాచేశారు. నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని పాత కార్మిక చట్టాలను యధావిధిగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూచేపట్టనున్న దేశవ్యాప్తంగా సమ్మెను గిద్దలూరు పట్టణంలో ఉన్న కార్మికులు ఉద్యోగులు అందరూ సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ముఠా కార్మికులకు సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలని, రవాణా రంగ కార్మికులపై పెంచిన చలానాలను రద్దు చేయాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ 26, వేల అమలు చేయాలని, కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, అసంఘటిత కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జాతాలో సిఐటియు జిల్లా నాయకులు డీకేఎం రఫీ పి రూబిన్ మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనిని పట్టణ ప్రాంతాలకు విస్తరింప చేయాలని, ఉపాధి హామీ పనిని 200 రోజులు



అమలు చేయాలని కనీస కూలి రోజుకు 600 ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జాతాలో ముఠా కార్మికులు, మున్సిపల్ కార్మికులు, ఆటో కార్మికులు సిఐటియు నాయకులు టీ ఆవులయ్య, పి నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వం తోనే అన్ని విధాలా సాధ్యం

**మార్కాపురం శాసనసభ్యులు నారాయణరెడ్డి స్పష్టం**



**పొదిలి, పెన్ పవర్, జూలై 5**

రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ద్వారానే అభివృద్ధి అన్ని విధాల సాధ్యపడుతుందని మార్కాపురం నియోజకవర్గ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి చెప్పారు శనివారం నాడు మండలంలోని అన్నవరం గ్రామంలో సుపరిపాలన మొదటి అడుగు కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు నారాయణరెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 80% హామీలను మొదటి సంవత్సరంలోనే పూర్తి చేయడం జరిగిందని చెప్పారు ప్రజా సంక్షేమం కూటమి ప్రభుత్వ లక్ష్యం కాగా, అరాచకం ప్రతిపక్ష వైసిపి నాయకుల నైజం అని ఎమ్మెల్యే నారాయణరెడ్డి విమర్శించారు ప్రజా సంక్షేమానికి పాటుపడడం ద్వారా ప్రజల మనలను పొందాలని తప్ప, అరాచకం ద్వారా అధికారం చేపట్టడం జరిగే పనే కాదంటూ కందుల విమర్శించారు ఎమ్మెల్యే కందుల అన్నవరం గ్రామంలో ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో అన్నవరం గ్రామ సర్పంచ్ పులి శ్రీలత, వెంకటేశ్వర రెడ్డి, దేశం పార్టీ నాయకులు కే బ్రహ్మ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్ లో పెండింగ్ కేసుల పరిష్కారం

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ.భారతి**





**క్రైమ్ రిపోర్టర్ ఒంగోలు పెన్ పవర్ జులై 5**

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం శనివారం జిల్లా వ్యాప్తంగా అన్ని న్యాయస్థానాలలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరిగిందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ.భారతి అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ లో సుమారు 155 సివిల్ వ్యాజ్యాలు దాదాపుగా 5200 క్రిమినల్ వ్యాజ్యాలు, ప్రీ లిటిగేషన్ స్థాయిలో 17 కేసులు పరిష్కరించడం జరిగిందని తెలియజేశారు. ఈ సందర్భంగా కక్షదారులకు మోటార్ వాహన ప్రమాద బీమా కేసుల్లోనూ కొన్ని రకాలైన ఇతర కేసుల్లో దాదాపుగా ఎనిమిది కోట్ల రూపాయలు పరిష్కారం రూపంలో చెల్లింపులు చేయడం జరిగిందని తెలిపారు. శుక్ర వారం కేసుల పరిష్కారం కోసం ప్రకాశం జిల్లా వ్యాప్తంగా 27 బెంచీలు ఏర్పాటు చేయడం జరిగిందని ఈ బెంచీలలో న్యాయమూర్తులు , న్యాయవాదులు సమస్యలు పరిష్కారం కోసం కృషి చేశారని తెలిపారు.

# అభయ ఆంజనేయ స్వామి దేవస్థానం లో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న దారపనేని, వడ్లమూడి



**పామూరు, పెన్ పవర్ జూలై05.**

మండలంలో ప్రసిద్ధి చెందిన అభయ ఆంజనేయ స్వామి (నాయకుడి గుడి) దేవస్థానంలో శనివారం శ్రీ లక్ష్మీ బాలాజీ స్టోన్ క్రషర్స్ అధినేత వడ్లమూడి నాగేంద్రబాబు కుటుంబ సభ్యులు నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. దేవస్థానం ప్రధాన అర్చకులు వితల కుమారస్వామి సారథ్యంలో దారపనేని చంద్రశేఖర్, వడ్లమూడి కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాకోల్లు అంకయ్య, కాకోల్లు సాయిబాబు, రమణయ్య అండ్ బ్రదర్స్, గొడుగులూరి అంకయ్య (బొట్టు) గోపీచంద్, మాలకొండ రాయుడు, అండ్ బ్రదర్స్ అండ్ సన్స్, మన్నం వెంకటస్వామి, కాకర్ల మహేశ్వర రావు,దారపనేని రాజేంద్రప్రసాద్, యరశింగు రాయుడు, మట్లె రాహుల్ యాదవ్, వడ్లమూరి కుటుంబ సభ్యులు, గొడుగులూరి కుటుంబ సభ్యులు, కాకర్ల కుటుంబ సభ్యులు భారీ సంఖ్యలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అభయాంజనేయ స్వామి కృపకు పాత్రులైనారు.

# ఆశా వర్కర్ పోస్టుకు దరఖాస్తు చేసుకోవాలి

**గిద్దలూరు, పెన్ పవర్ జులై 5**

గిద్దలూరు మండలం కొత్తకోటలో ఖాళీగా ఉన్న ఆశా వర్కర్ పోస్టుకు అరులు దరఖాస్తు చేసుకోవాలని సంజీరాయుని పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డా . కమలాదేవి, డా. షేక్ అఫ్రషా ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు భర్తీ జరుగుతుందని తెలిపారు. విలేజ్ హెల్త్ శానిటేషన్ న్యూట్రిషన్ కమిటీ తీర్మానం ప్రకారం దరఖాస్తులను జిల్లా వైద్య ఆరోగ్య అధికారికి పంపడం జరుగుతుందని తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణులై, చదవడం, రాయడం వచ్చిన 25 నుంచి 45 ఏళ్ల లోపు వివాహితులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని తెలిపారు. పూర్తి వివరాలకు సంజీవరాయుని పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సంప్రదించాలని తెలిపారు.

# కూటమి ప్రభుత్వంతోనే ప్రజలకు సుపరిపాలన సాధ్యం ఎంపీ మాగుంట

## గిద్దలూరు పట్టణంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎంపీ మాగుంట, ఎమ్మెల్యే ముత్తుముల

## 16వ వార్డులో నిర్వహించిన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ మాగుంట, ఎమ్మెల్యే ముత్తుముల.











**గిద్దలూరు పెన్ పవర్ జులై5**

గిద్దలూరు నియోజకవర్గంలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసుల రెడ్డి స్థానిక శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి లు కలిసి పర్యటించారు. ముందుగా గిద్దలూరు పట్టణంలోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆర్యవైశ్య సోదరులతో ఆత్మీయ సమావేశం అయ్యారు. అనంతరం రాచర్ల మండలంలోని శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి వారి ఆలయాన్ని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి తో కలిసి సందర్శించి ఆలయ అభివృద్ధి కార్యక్రమాల పై అధికారులతో చర్చించారు. అంతకు ముందు ఆలయంలో జరిగిన పూజా కార్యక్రమాలలో పాల్గొని అర్చకులు అందించిన తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. తదుపరి గిద్దలూరు పట్టణం నుండి పాములపల్లె గ్రామానికి రూ. కోటి ఎనబై లక్షలతో నిర్మించే ఆర్ అండ్ బి రోడ్డు పనులకు కొబ్బరికాయ కొట్టి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. 16 వ వార్డులో 39 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డును ఎంపీ మాగుంట ప్రారంభించారు. గిద్దలూరు పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన అనంతరం 16వ వార్డులో నిర్వహించిన “సుపరిపాలనలో తొలిఅడుగు” కార్యక్రమంలో ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి , ఎమ్మెల్యే అశోక్ రెడ్డి పాల్గొన్నారు. వార్డులో ఇంటింటికి వెళ్లి ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేసి ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం ప్రజలకు అందించిన సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. అంతకుముందు జరిగిన బహిరం సభలో ఎంపీ ,ఎమ్మెల్లే లు మాట్లాడుతూ మాగుంట కుటుంభం, ఈ ప్రాంత వాసులకు ఎప్పుడు ఋణపడిఉంటుందని, మీ ఎమ్మెల్యే నియోజకవర్గ అభివృద్ధికి కంకణం బద్ధుడయాడని నియోజకవర్గం పై ఒక రణాళికతో ముందుకు వెళు తున్నాడన్నారు. నియోజకవర్గ అభివృధికి తన సహకారం ఎల్లవేళలా ఉంటుందన్నారు అభివృద్ధి , సంక్షేమం అంటే కూటమి ప్రభుత్వము తోనే సాధ్యయం అంటూ ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 2 నెలల వ్యవధిలో నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి సీఎం చంద్రబాబు అందిస్తున్నారని వివరించారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు దూసుకుపోతుందని, ముఖ్యంగా పశ్చిమ ప్రకాశం ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. పశ్చిమ ప్రకాశం ప్రాంతంలోని 18 మండలాలు 570కి పైగా గ్రామాలలో నీటి సమస్యను పరిష్కరించేందుకు జల జీవన మిషన్ పథకం కింద రూ. 1290 కోట్లతో చేపట్టనున్న ప్రాజెక్టును ఇప్పటికే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రారంభించారని, అలానే గిద్దలూరులో నీటి ఎద్దడిని నిర్మూలించేందుకు రూ. 160 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని, సగిలేరు వాగు ముంపు ప్రాంతంలో రక్షణ గోడ ఏర్పాటు చేయటం, పట్టణంలో సి.సి రోడ్ల నిర్మాణం కోసం రూ. 30 కోట్లు కేటాయించడం జరిగిందని ఎంపీ మాగుంట తెలిపారు. ఇప్పటికే తల్లికి వందనం పథకంతో విద్యార్థుల తల్లుల ఖాతాలోకి రూ. 15 వేలు జమ చేయడం జరిగిందని, “అన్న క్యాంటీన్” లు ప్రారంభించడం చెప్పిన మాట ప్రకారం పెంచిన పెన్షన్లు అందించడం, నిరుద్యోగులకు డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయటం, పరిక్ష లు నిర్వహించారని ,రైతులకు వ్యవసాయ పనిముట్లు అందించడం, రాష్ట్రంలో దెబ్బతిన రోడ్లకు చాలా వరకు మరమ్మత్తులు పూర్తి చేయటం, వంటివి కూటమి ప్రభుత్వం పూర్తిచేసిందన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు మున్సిపాలిటీ చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య, జడ్పిటిసి సభ్యులు బుడతా మధుసూదన్, కొత్తపల్లి శ్రీనివాసులు, మార్కెట్ యార్డ్ చైర్మన్లు బైలడుగా బాలయ్య, పూనూరు భూపాల్ రెడ్డి, సొసైటీ బ్యాంకు చైర్మన్ దుత్తా బాల ఈశ్వరయ్య, మాజీ జడ్పీటీసీ సభ్యులు కుప్పా రంగసాయి పట్టణ అధ్యక్షులు శానేశావలి, స్థానిక నాయకులు పల్లె శ్రీనివాసరెడ్డి, సయ్యద్ నాయబ్ రసూల్, మరియు మండల పార్టీ అధ్యక్షులు, పట్టణ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, మహిళా నేతలు తదితరులు పాల్గొన్నారు.

## పెరిగిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలి

### సిపిఐ నాయకులు డిమాండ్





**మార్కాపురం రూరల్ పెన్ పవర్ జూలై 5**

మార్కాపురం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో పెంచిన విద్యుత్ సర్దుబాటు చార్జీలను తగ్గించాలని, స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఉపసర్వించుకోవాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు.శనివారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో డి ఏ ఓ రవీంద్రారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఐ రాష్ట్ర వ్యాప్త నిరసనలు భాగంగా రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ సర్టిఫైడ్ చార్జీలు తగ్గించాలని స్మార్ట్ మెటల్ ఏర్పాట్లు ఉపసమించుకోవాలని అన్నారు. అదానితో జరిగిన విద్యుత్ ఒప్పందాన్ని రద్దు చేయాలని సిబిఐ డిమాండ్ చేసింది. ప్రజలపై విద్యుత్ పెను బారాలను వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందే నాసరయ్య, నియోజకవర్గ, పట్టణ కార్యదర్శులు పెద్దన్న, దుప్పట్ల కాశయ్య ,శంకర్ లక్ష్మి నాయక్, బి వెంకటేశ్వర్లు, గోపి హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మెడబలిమి జన్మదిన వేడుకలు



**పామూరు, పెన్ పవర్, జూలై 05**

కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అత్యంత సన్నిహితులు మాజీ కనిగిరి నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు డాక్టర్ ముక్కు కవిత గోశాల చైర్మన్ మెడబలిమి వెంకట్రావు జన్మదినం సందర్భంగా శనివారం డాక్టర్ ముక్కు కవిత గోశాలలో మెడబలిమి మిత్రుల సమక్షంలో కేక్ కటింగ్ చేశారు. అనంతరం ఆయన మిత్రులు గజమాలతో మేడబలిమినీ సత్కరించారు..ఈ వేడుకలలో చింతలపాలెం పంచాయతీ ఐ టి డి పి కోఆర్డినేటర్ మెడబలిమి ఈశ్వరరావు ఆధ్వర్యం లో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెడబలిమి వెంకట్రావు నిబద్ధతతో నిస్వార్ధంగా సేవలు అందిస్తున్నారని పార్టీ కోసం నిరంతరం వ్యక్తి వెంకటరావుని కొనియాడారు ఈ కార్యక్రమంలో మేడబలిమి ఈశ్వరరావు, కోటపాటి వినోద్ చౌదరి, పత్తిపాటి ముఖేష్ చౌదరి, ఇరిగినేని లక్ష్మణ్ చౌదరి. ఆంధ్ర మాలకొం డయ్య, గంధం అభిషేక్.. మేడబలిమి నవీన్, జాన్, నూకతోటి బాల నారాయణ, గంధ బాలు, బోయల్లా సంతోష్, గుండాబత్తిని శివ, అక్కి దాసరి బాలకృష్ణ, కర్లపూడి రవి మెడబలిమి చందన. మేడబలిమి సాయి ప్రతాప్సింహారెడ్డి భూమి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారు ఉన్నారు.

## పామూరు ఏపీటీఎఫ్ అధ్యక్షులుగా

# మేకల శ్రీనివాసులు

**పామూరు, పెన్ పవర్ జూలై05**

పామూరు మండలంలో ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపీటీఎఫ్) మండల శాఖ ఎన్నికలు పామూరు 5వ వార్డు స్కూల్ లో ఘనంగా నిర్వహించబడినవి. ఈ ఎన్నికల్లో అధ్యక్షులుగా మేకల శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శిగా షేక్ ఖాజా మస్తాన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల ప్రక్రియను జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్ ఎన్నికల అధికారిగా పర్యవేక్షించారు. సభ్యుల సమగ్ర సహకారంతో ఎన్నికలు సజావుగా, ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించబడ్డాయి. కమిటీ సభ్యులు గా టీ సత్యనారాయణ, ముప్పురి మాల్యాద్రి, పి బాలాంజనేయులు, మచ్చ ప్రసాద్, గంధం ప్రసాద్, జి వినోద్, యం ఓంకారం, టీ అరుణ కుమారి, ఏ సంజీవ రాణి, జి నారాయణమ్మ ఎన్నికైనట్లు జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్ ఎన్నికల అధికారి తెలిపారు. అనంతరం నాయకులు విద్యా రంగ పరిరక్షణ కోసం, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం కృషి చేస్తామని వారు తెలిపారు. ప్రభుత్వం వెంటనే 30% మధ్యంతర భృతి చెల్లించాలని, పెండింగ్ లో ఉన్న మూడు డి ఏ లు ప్రకటించాలని, ఉపాధ్యాయులకు రావలసిన అరియర్స్ చెల్లించాలని, పెండింగ్ లో ఉన్న పెన్షనర్ బిల్లులు వెంటనే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సయ్యద్ ఖాదర్ వలి తదితరులు పాల్గొన్నారు.



## అభయ ఆంజనేయ స్వామి దేవస్థానం లో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న దారపనేని, వడ్లమూడి



**పామూరు, పెన్ పవర్ జూలై05.**

మండలంలో ప్రసిద్ధి చెందిన అభయ ఆంజనేయ స్వామి (నాయకుడి గుడి) దేవస్థానంలో శనివారం శ్రీ లక్ష్మీ బాలాజీ స్టోన్ క్రషర్స్ అధినేత వడ్లమూడి నాగేంద్రబాబు కుటుంబ సభ్యులు నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. దేవస్థానం ప్రధాన అర్చకులు విఠల కుమారస్వామి సారధ్యంలో దారపనేని చంద్రశేఖర్, వడ్లమూడి కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాకోల్లు అంకయ్య, కాకోల్లు సాయిబాబు, రమణయ్య అండ్ బ్రదర్స్, గొడుగులూరి అంకయ్య (బొట్టు) గోపీచంద్, మాలకొండ రాయుడు, అండ్ బ్రదర్స్ అండ్ సన్స్, మన్నం వెంకటస్వామి, కాకర్ల మహేశ్వర రావు,దారపనేని రాజేంద్రప్రసాద్, యరశింగు రాయుడు, మట్లె రాహుల్ యాదవ్, వడ్లమూరి కుటుంబ సభ్యులు, గొడుగులూరి కుటుంబ సభ్యులు, కాకర్ల కుటుంబ సభ్యులు భారీ సంఖ్యలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అభయాంజనేయ స్వామి కృపకు పాత్రులైనారు.

## ఇందిరాదత్తు గురుపౌర్ణమి అన్న వితరణ కు రూ.2 లక్షల విరాళం

**పామూరు, పెన్ పవర్ జూలై05**



ఈ నెల10 తేదిన శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో జరగనున్న గురు పౌర్ణమి వేడుకలు సందర్భంగా నిర్వహించనున్న మహా అనంనదాన కార్యక్రమానికి కేసీపీ సిమెంట్ అధినేత్రి ఇందిరాదత్తు రూ2 లక్షల భారి విరాళం అందచేసినట్లు దేవస్థాన ఛైర్మన్ పబ్బతి వెంకట సుబ్బయ్య తెలిపారు. పట్టణంలోని పాత పోస్టాఫీసు ఎదురు గల శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో గురుపౌర్ణమి సందర్భంగా సాయి భక్తులకు ప్రతి సంవత్సరం నిర్వహించే మహాఅన్నదాన కార్యక్రమాలకు ఆమె తమ వంతుగా విరాళాలు అందచేస్తున్నారని తెలిపారు. 10 వ తేది గురువారం గురుపౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలతో పాటు పంచామృతాభిషేకాలు, బాబావారి పాద దేవాలయ శిఖరస్పర్శ దర్శనం. మధ్యాన్నం నాలుగు వేల మందికి మహా అన్నదానం, సాయంత్రం సంధ్యాహారతి, లక్ష పుష్పార్చన, పల్లకి సేవా సేజ్ మారతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఛైర్మన్ తెలిపారు.

## నేర నియంత్రణ, అసాంఘిక, చట్టవ్యతిరేక కార్యకలాపాల కట్టడికి గట్టి చర్యలు తీసుకోవాలి - జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్

### కనిగిరి సబ్ డివిజన్లోని పలు పోలీసు స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్

### మొహరం వేడుకలకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

### నేరాల కట్టడి, రోడ్డు ప్రమాదాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలి

### ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ పోలీస్ శాఖపై మరింత నమ్మకం పెంపొందించేలా సేవలు అందించాలి








**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, జూలై 5**

కనిగిరి సబ్ – డివిజన్ పరిధిలోని పామూరు, చంద్రశేఖర్ పురం, వెలిగండ్ల, కనిగిరి, హనుమంతునిపాడు పోలీస్ స్టేషన్ లను జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ లోని పరిసరాలు, పలు రికార్డ్స్, రిషప్షెన్ రిజిష్టర్ ని తనిఖీ చేసి మండల పరిధిలో తరచుగా నమోదవుతున్న నేరాలు, పిర్యాదుల తీరుతెన్నులు, కేసుల స్థితిగతులు మొదలగు అంశాలను పరిశీలించారు. పోలీసు సిబ్బంది ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలని, సంఘటనలపై, ప్రజా పిర్యాదు వేగంగా స్పందించాలని ఆదేశించారు. కేసుల దర్యాప్తులో నాణ్యమైన వేగవంతమైన దర్యాప్తు చేయాలని బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని సూచించారు. లోక్ అదాలత్ లో రాజీపడదగిన కేసులలో రాజీపడేటట్లు ఇరువర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించాలని, రాజీ పడ్డ దగిన కేసుల్లో ఇరువర్గాల వారిని పిలిపించి చిన్నచిన్న కేసులతో ధనం మరియు సమయాన్ని వృద్ధ చేసుకోవద్దని, సమస్యల పరిష్కారానికి రాజీ మార్గం రాజ మార్గమని వారికి అర్ధమయ్యే విధంగా తెలపాలని అధికారులకు సూచించారు. మొహరం వేడుకలను ప్రశాంతంగా, ఎటువంటి ఆటంకాలు లేకుండా నిర్వహించేందుకు జిల్లా వ్యాప్తంగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ గారు తెలిపారు. పండుగ సందర్భంగా శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా నివారించడానికి అన్ని రకాల చర్యలు తీసుకున్నామని, ముఖ్యంగా మొహరం ఊరేగింపులు జరిగే మార్గాల్లో మరియు జనాభా అధికంగా ఉండే ప్రాంతాలలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎక్కడైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే అటువంటి వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ గారు హెచ్చరించారు. మొహర్రం వేడుకలను శాంతియుతంగా జరుపుకోవడానికి ప్రజలు పోలీసులకు సహకరించాలన్నారు. ప్రజలను భాగస్వామ్యం చేస్తూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించాలన్నారు. రహదారి వెంట భద్రతను బలోపేతం చేసి రోడ్డు ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. గుడ్ టచ్ %ఇ% బ్యాడ్ టచ్ పై విస్తృతంగా స్కూల్ /కళాశాలల్లో అవగాహన కల్పించాలని, గంజాయి వంటి మాదక ద్రవ్యాలు సేవించడం వల్ల కలిగే దుష్ప్రభావాలు, చట్టాలు, గురించి, అవగాహన కల్పించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. రాత్రి వేళల్లో పోలీసులు పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, గస్తీ విధులు పటిష్టంగా నిర్వర్తించి నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. చెడు నడతగల వారి కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, బీట్లు తిరిగే సమయంలో పలు షీట్లు కలిగిన వారిని చెక్ చేయాలని, వారి కదలికలపై నిఘా పెట్టాలని, విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు సైబర్ మోసలపై, మాధకద్రవ్యాల పట్ల జరుగు అనర్ధాలపై అవగాహన కల్పించాలన్నారు. జిల్లా ఎస్పీ వెంట కనిగిరి డిఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్, ఎస్ బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, పామూరు సీఐ బీమా నాయక్, కనిగిరి సీఐ ఖాజావలి మరియు సిబ్బంది ఉన్నారు.



## పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి ని కలిసిన వైసిపి నాయకులు కార్యకర్తలు

**గిద్దలూరు పెన్ పవర్ జులై 5**

గిద్దలూరు నియోజకవర్గ వైఎస్సార్సీపీ నాయకులు పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి ని తురిమెళ్ళ పంచాయతీ కు చెందిన వైసిపి నాయకులు కార్యకర్తల శనివారం మర్యాదపూర్వకంగా కలిసారు. గిద్దలూరులోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను శాలువాతో సన్మానించారు.గిద్దలూరులోని ప్రవీణ్ కుమార్ రెడ్డి కార్యాలయంలో కలిసిన వైసిపి నాయకులు కార్యకర్తలు వివిధ అంశాలపై మాట్లాడారు. పార్టీని బలోపేతం చేసే విధంగా వ్యవహరించాల్సిన తీరును ప్రవీణ్ కుమార్ రెడ్డి కార్యకర్తలకు తెలిపారు.

# డా.కంచర్ల రామయ్య జీవితం ఎంతో మందికి ఆదర్శం

## నారా భువనేశ్వరి - రామయ్యకు నివాళులర్పించిన ప్రముఖులు







**కందుకూరు పెన్ పవర్, జూలై 5**

డాక్టర్ కంచర్ల రామయ్య జీవితం ఎంతోమందికి ఆదర్శం అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్ట్ నారా భువనేశ్వరి కొనియాడారు. జూన్ 19న ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల అధినేత డాక్టర్ కంచర్ల రామయ్య మరణించారు. శనివారం దశదినకర్మ ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించారు. సంతాప సభలో కుప్పం నియోజకవర్గ వారు ఏర్పాటుచేసిన హరికథ గానామృతం అందరినీ ఆకట్టుకుంది. కళాశాల ప్రాంగణంలో డాక్టర్ కంచర్ల రామయ్య సంతాప సభ నిర్వహించారు. ఈ సభలో నారా భువనేశ్వరి పాల్గొని రామయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రామయ్య జీవితానికి సంబంధించిన ఏ వి ని నారా భువనేశ్వరి వీక్షించారు. రామయ్య జీవితాన్ని గురించి కొన్ని విషయాలు వారి కుమారుడు శ్రీకాంత్ ను అడిగి ఆమె తెలుసుకున్నారు. వారి కుటుంబ సభ్యులైన ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ, కుప్పం అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ను, వారి సోదరుడు డాక్టర్ విజయ శ్రీనివాస్, రామయ్య సతీమణి ధనమ్మను ఆమెను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సామాన్యమైన రైతు కుటుంబంలో జన్మించి, వ్యాపారవేత్తగా, పాత్రికేయునిగా ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని ప్రకాశం కాలేజీని స్థాపించి గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఇంజనీరింగ్ విద్యను చేరువులోకి తీసుకొని వచ్చిన డాక్టర్ రామయ్య జీవితం ఎంతోమందికి ఆదర్శమని నారా భువనేశ్వరి కొనియాడారు. ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ తన తండ్రి రామయ్య స్ఫూర్తితోనే తాము ఈ స్థాయిలో ఉన్నామని, తాము కష్టంలో ఉన్నప్పుడు అండగా ఉన్న కుప్పం ప్రజలకు, కందుకూరు నియోజకవర్గ ప్రజలకు తమ మిత్రులకు ఎంతో రుణపడి ఉన్నామని అన్నారు. తాను తన సోదరుడు తండ్రి ఆశయాలను కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన నారా భువనేశ్వరి కి శ్రీకాంత్ కుటుంబ సభ్యుల తరఫున ధన్యవాదాలు తెలిపారు. దండోరా దాస్ సభా అధ్యక్షతన జరిగిన సమావేశంలో గాయకుడు చలంచర్ల సుబ్బారావు కొన్ని శ్లోకాలను ఆలపించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన వారు రామయ్య తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు, సంతనూతలపాడు ఎమ్మెల్యే విఎన్ విజయకుమార్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం, టీటీడీ బోర్డు మెంబర్ శాంతారామ్, టిడిపి స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ డాక్టర్ సురేష్ బాబు, ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్, సినీ నటులు దిల్ రమేష్, గిరిబాబు తనయుడు రఘుబాబు, మాజీ శాసనసభ్యులు ఈదర హరిబాబు, కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన ప్రముఖులు రామయ్యకు నివాళులర్పించారు.

## కంచర్ల రామయ్య దశదినకర్మ కార్యక్రమానికి హాజరైన ఇంటూరి రాజేష్




**కందుకూరు పెన్ పవర్, జూలై 5**

ప్రముఖ విద్యావేత్త ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ అధినేత, తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ తండ్రి కంచర్ల రామయ్య దశదినకర్మ కార్యక్రమం శనివారం ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ ప్రాంగణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన నెల్లూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ రామయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ను కలిశారు.

## పొన్నలూరు పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ ఏ.ఆర్. దామోదర్, ఐపీఎస్.





**పొన్నలూరు పెన్ పవర్ జులై 5**

పోలీసు స్టేషన్ పరిసరాలు,రికార్డుల తనిఖీ పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల పట్ల తక్షణమే స్పందించాలి: జిల్లా ఎస్పీ గారు నేర నియంత్రణ, అసాంఘిక, చట్టవ్యతిరేక కార్యకలాపాల కట్టడికి గట్టి చర్యలు తీసుకోవాలి పోలీస్ స్టేషన్ స్థితిగతులు, సిబ్బంది పని తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించడానికి పొన్నలూరు పియస్ ను శనివారం జిల్లా ఎస్పీ గారు ఆకస్మికంగా సందర్శించి పోలీస్ స్టేషన్ ఆవరణాన్ని,గదులను, రిసెప్షన్ కౌంటర్, స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకున్నారని... ఇలానే కొనసాగించాలన్నారు. స్టేషన్ నిర్వహణ రికార్డులు, పట్టుబడిన ద్విచక్ర వాహనాలు మరియు ఇతర వస్తువులు తనిఖీ చేసి వాటిని త్వరగా డిస్పోజల్ చేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో లా అండ్ ఆర్డర్, నేర నివారణ వ్యూహాలపై తీసుకుంటున్న చర్యలపై అధికారులను ఆరా తీసి పలు సూచనలు చేసారు. పోలీస్ స్టేషన్ లో పెండింగ్ కేసుల వివరాలు తెలుసుకొని వాటిని త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయాలన్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే వారి నుండి ఫిర్యాదులు స్వీకరించాలని, వారితో మర్యాదగా, గౌరవంగా నడుచుకోవాలన్నారు. ప్రతి ఫిర్యాదు పై వెంటనే త్వరితగతిన స్పందించి, ప్రాథమిక విచారణను వేగంగా నిర్వహించి బాధితులకు భరోసా కల్పించాలని ఆదేశించారు. ఫిర్యాదుల స్వీకరణ, కేసుల నమోదులో ఎలాంటి జాప్యం ఉండవద్దని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. స్టేషన్లో పనిచేస్తున్న సిబ్బంది వివరాలు,వారి విధుల వంటి వాటిపై ఆరాతీశారు. రాత్రి వేళల్లో పోలీసులు పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, గస్తీ విధులు పటిష్టంగా నిర్వర్తించి నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. బీట్లు తిరిగే సమయంలో హిస్టరీ షీట్లు కలిగిన వారిని చెక్ చేయాలని, వారి కదలికలపై నిఘా పెట్టాలని, విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలన్నారు. స్టేషన్లో పని చేస్తున్న సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. ఈ అకస్మిక తనిఖీలో జిల్లా ఎస్పీ గారు వెంట ఎస్బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, కొండేపి సిఐ సోమశేఖర్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పాండురంగారావు, మరియు సిబ్బంది ఉన్నారు.

# పెట్రోల్ బంకు నిర్మాణాన్ని అడ్డుకుంటాం

## కందుకూరు అభివృద్ధి మండలి




**కందుకూరు పెన్ పవర్, జూలై 5**

తహసీల్దార్ కార్యాలయం ప్రాంగణంలో అక్రమంగా నిర్మాణాన్ని ప్రారంభించిన పెట్రోల్ బంక్ నిర్మాణ ప్రాంతాన్ని కందుకూరు అభివృద్ధి మండలి సభ్యులతో ఆంధ్రప్రదేశ్ సిఐటియు ప్రధాన కార్యదర్శి నరసింగరావు కలసి పరిశీలించారు. ప్రభుత్వ కార్యాలయాలు అనేకం కలిగిన తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో సందర్శకులు అర్జీ దారులు వందల సంఖ్యలో వస్తారు, ఇలా పెట్రోల్ బంక్ నిర్మాణానికి పూనుకోవడం సమంజసంగా లేదని అయన నిరసన వ్యక్తం చేశారు. చూస్తూవుంటే ఐసిడిఎస్ కార్యాలయం పూర్తిగా మూతపడేలా ఆ కార్యాలయ వాకిలి మెట్ల దగ్గర ప్రహరీకి కాలువలా త్రవ్వడం, ట్రెజరీ కార్యాలయం కు అడ్డుగా గోడకోసం త్రవ్వడం,తహసీల్దార్ కార్యాలయ గేటును దాదాపు మూసివేసినంత పనిచేయడం అంత వింత గాను, ప్రజల పట్ల కార్యాలయ పరిసరాలపట్ల ఏమాత్రం బాధ్యత లేనట్లుగా ఉందని ఆయన అసహనం వ్యక్తం చేశారు. అలాగే వంద ఏళ్ళనాటి వేపచెట్లు దాదాపు ఆరు (6) చెట్లను పూర్తిగా తొలగించ డానికి ఏర్పాట్లు చేయడం పర్యావరణాన్ని నాశనం చేయడానికి తప్ప మరొకటి కాదని ఆయన స్పష్టం చేశారు. పైగా హై కోర్టు నోటీసు పంపిన తరువాత కూడా రెవిన్యూ అధికారులు, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ వారు దుందుడుకుగా చర్యగా ఆయన అక్షేపించారు.

కందుకూరు అభివృద్ధి మండలి ఎన్ని విన్నపాలు చేసినా పెడ చెవిన పెట్టడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఇకనైనా ఈ పెట్రోల్ బంక్ నిర్మాణ పనులు మానుకుని మరొక ప్రాంతంలో వారి ఏర్పాట్లు చేసుకోవాలని, ప్రభుత్వం ఇచ్చిన అనుమతులను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆ

యనవెంట అభివృద్ధి మండలి నాయకులు పాలేటి కోటేశ్వరరావు, తోకల వెంకటేశ్వర్లు ముప్పవరపు కిషోర్ తదితరులు ఉన్నారు. అభివృద్ధి మండలి అధ్యక్షులు, మాజీ శాసన సభ్యులు డాక్టర్ దివి శివరాం సూచనల మేరకు అంతకుముందు నిర్మాణం పనులు ప్రారంభించిన ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ప్రతినిధులను ప్రొక్ర లైనర్ ను ప్రజలతో కలసి అడ్డుకున్న అభివృద్ధి మండలి సభ్యులు పాలేటీ కోటేశ్వరరావు, తోకల వెంకటేశ్వర్లు, నరేష్, కిషోర్ తదితరులు అడ్డుకున్నారు. పర్యావరణ అనుమతులు లేకుండా వేప చెట్లు ఎలా తొలిగిస్తారు అని, తొమ్మిది కార్యాలయాల ప్రధాన ద్వారాన్ని, ఐసిడిఎస్ కార్యాలయ వాకిలిని ఎలా మూసివేస్తారని సందర్శకుల విశ్రాంతి ప్రాంతంలో పెట్రోల్ బంక్ ఎలా నిర్మిస్తారని వారిని ప్రశ్నించి విషయాన్ని తహసీల్దార్ వారికి సబ్ కలెక్టర్ వారికి పెట్రోల్ బంక్ నిర్మాణాన్ని అపుదల కోరుతూ స్థానిక శాసన సభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు కలెక్టర్ కి వ్రాసిన లేఖ నకలును ఇవ్వడం జరిగింది. పెట్రోల్ బంక్ కోసం పునాదులు త్రవ్వుచున్నారని తెలిసిన వెంటనే శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు కి ఫోన్ చేసి చెప్పగా వారు అధికారులతో మాట్లాడి పునాదుల తవ్వ కాలను వెంటనే ఆపించి వేసినారు. వారికి ధన్యవాదములు తెలిపారు. పెట్రోల్ బంక్ నిర్మాణ అనుమతులను పూర్తిగా రద్దు పరచి ప్రజలకు అసౌకర్యం లేకుండా చేయాలని ఎమ్మెల్యేని కోరినట్లు తెలిపారు. త్వరలోనే ప్రజలను సమీకరించి పెట్రోల్ బంక్ నిర్మాణ అనుమతులు రద్దు అయ్యేవరకు నిరాహార దీక్షలు ధర్నాలు చేయాలని అభివృద్ధి మండలి నిర్ణయించినది ఇందుకు పాలక ప్రతిపక్ష పార్టీలు ప్రజాసంఘాలు, ప్రజలు సహకరించాలని కందుకూరు అభివృద్ధి మండల సభ్యులు కోరారు.

## గిద్దలూరు రాచర్ల రైల్వే గేట్ బ్రిడ్జి త్వరితగతిన నిర్మించాలి -బీజేపీ నాయకులు



**గిద్దలూరు పెన్ పవర్ జులై 5**

గిద్దలూరు పట్టణ భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు ఆద్వర్యంలో ఎన్డీఏ కూటమి ఎం పి మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎం ఎల్ ఏ శ్రీ ముత్తు ముత్తుముల అశోక్ రెడ్డి లను గిద్దలూరు పట్టణము లో కలసి గిద్దలూరు పట్టణ శతాబ్దాల సమస్య గా ఉన్న రాచర్ల రైల్వే గేట్ ద్వారా ప్రయాణించే వాహనదారులు,ప్రయాణికులు ప్రతి రోజూ ట్రెయిన్, గూడ్స్ వచ్చిన ప్రతీ సారి రైల్వే గేట్ 50 నుంచి 60 సార్లు గేట్ వేయడం ద్వారా గేట్ తెరవడానికి 40 నిముషాలు పడుతుంది. ఈ సమయము లో అంబులెన్స్ లు ఆగి రోగుల కు సరి అయిన సమయము లో వైద్యము అందక మరణాలు సంభవించే అవకాశాలు ఉన్నాయి.కేంద్ర ప్రభుత్వము ప్రధాన మంత్రి ఘతి శక్తి ద్వారా నిధులు కేటాయించడం జరిగింది కావున త్వరగా ఈ సమస్యకు బ్రిడ్జి నిర్మాణం కోసం చర్యలు తీసుకోవాలని ఏం పీ, ఎమ్ ఎల్ ఏ కు వినతి పత్రం సమర్పించారు.అందుకు ఎమ్ పి త్వరగా ఈ సమస్యకు పరిష్కారము లభిస్తుంది అని తెలియ చేయడం జరిగింది. ఈ కార్య క్రమం లో సీనియర్ నాయకులు ,పట్టణ బీజేపీ ఉపాధ్యక్షులు కొప్పర పు నాగేశ్వర రావు,సీనియర్ నాయకులు శివపురం రవి కుమార్,పట్టణ జనరల్ సెక్రటరీ మునగ నూరి రామకృష్ణ,పట్టణ ఓ బి సి మోర్చ అధ్యక్షులు కొప్పుల నర్సింహులు పాల్గొనడం జరిగింది.

# వైభవంగా సత్య సాయి ప్రేమ ప్రవాహిని

**కోలాటాలు బాజా భజంత్రీలు, కాషాయ జండాల తో నగరోత్సవం**

**గిద్దలూరు పెన్ పవర్ జులై 5**

గిద్దలూరు పట్టణం లో వెలసిన శ్రీసత్య సాయి మందిరం లో శని వారం నాడు అంగరంగ వైభవంగా సాయి ప్రేమ ప్రవాహిని కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పుట్టపర్తి నుంచి వచ్చిన సాయి వావనం ను నగర వీధుల్లో ఊరేగించారు. సత్య సాయి ప్రేమ ప్రవాహిని కార్యక్రమంలో సాయి భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. గ్రామోత్సవం లో మాహిళల కోలాటం భాజభజంత్రీల వాయిద్యాల మధ్య ఈ రథం యాత్రసాగింది ఈ రథం లో సత్యసాయి దివ్యమంగళ చిత్రపటాన్ని ఉంచారు. కోలాటం భక్తులను ఆకట్టుకున్నాయి.





On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# అనారోగ్యంతో ఉన్న వ్యక్తికి ఆర్థిక సహాయం అందజేత



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జులై 5**

అనారోగ్యంతో ఉంటూ కుటుంబ పోషణకు కూడా ఇబ్బందులకు గురైనా బాధితులను ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ద్వారా ఆదుకోవడంతో పాటు వారికి ధైర్యాన్ని కల్పించే విధంగా భరోసా ఇస్తున్నామని ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ సభ్యులు బుర్ల సురేష్ అన్నారు. శనివారం పట్టణంలోని 33 వ వార్డు అరవ కాలనీకి చెందిన దువ్వ సామెలు పక్షవాతంతో బాధపడుతున్న కారణంగా ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ద్వారా ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్గనైజేషన్ అధ్యక్షుడు బండ్రెడ్డి గోపి మాట్లాడుతూ అరవ కాలిని కి చెందిన సమెలు లారీ డ్రైవర్ గా జీవనం సాగిస్తు కుటుంబన్ని పోషించుకుంటున్న తరుణంలో పక్షవాతం రావడంతో వైద్యం చేయించుకోవడానికి కూడా ఆర్థిక పరిస్థితి లేదన్నారు. కుటుంబ పోషణకు ఇబ్బందిగా ఉండడంతో కుటుంబ సభ్యులు కూడా వదిలి వెళ్ళిపోవడంతో ఒంటరిగా ఉంటున్న సామేలు ఆర్థిక పరిస్థితి మరింత క్షీణించిపోవడంతో క్షతగాత్రుడికి మా సభ్యుల సహాయ సహకారాలతో రూ.5 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశామన్నారు. మరి కొంతమంది దాతలు ముందుకు వచ్చి బాధితుడికి ఆర్థిక సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి బత్తుల యజ్ఞ సురేష్, కోశాధికారి జోగి సువర్ణ, మద్దిబోయిన గోపి, బండ్రెడ్డి అంకమ్మరావు, నరాలశెట్టి నాగరాజు, మచ్చ కృష్ణారెడ్డి, భీమా కోటేశ్వరరావు, షేక్ సుభాని, ఏసోబు తదితరులు పాల్గొన్నారు.


పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

# ఆర్టిఈ చట్టంలో 1వ తరగతిలోనే

# ప్రవేశ నిబంధన సడలించాలి

## ఉచిత విద్యలో లోపాలు -ప్రతి తరగతిలో ప్రవేశాలకు అనుమతించాలి

## పారదర్శకంగా లాటరీ నిర్వహించాలి




**పెన్ పవర్, ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రతినిధి, జూన్, 5**

పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్లుగా ఉంది ఆర్టీఈ చట్టం. ఒకటవ తరగతి లోనే ప్రవేశాలు అనే నిబంధన ఉండటం వల్ల ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్టం నిర్వీర్యమైంది. లక్షల్లో అప్లికేషన్లు నమోదు అవుతున్న ఒకటవ తరగతి నిబంధన ఉండటం వల్ల 20శాతం మంది విద్యార్థులు కూడా ప్రైవేటు స్కూళ్లల్లో చేరలేకపోతున్నారు. బలహీన, వెనుకబడిన వర్గాల పిల్లలకు ఉచిత, నాణ్యమైన విద్యను అందించే లక్ష్యంతో ఉచిత నిర్బంధ విద్యా హక్కు చట్టం 2009 (ఆర్టిఈ) రూపొందించింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2025-26 విద్యా సంవత్సరం కోసం ప్రైవేటు అన్‌ఎయిడెడ్ స్కూళ్లలో 25శాతం సీట్లను రిజర్వ్ చేస్తూ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ సీట్ల కేటాయింపు ఆన్‌లైన్ లాటరీ విధానం ద్వారా జరుగుతుంది. అయితే ఈ విధానం పారదర్శక లోపం గా ఉందని ప్రజాభిప్రాయం. లాటరీలో ఎంపిక కాని విద్యార్థుల భవిష్యత్తు ఏమిటి అనే ప్రశ్న తలెత్తుతుంది. 1వ తరగతిలోనే దరఖాస్తు చేయాలనే నిబంధన సరికాదని, ఈ నిబంధన లోపభూయిష్టంగా ఉందని మెజారిటీ అభిప్రాయం ఉంది. ఉమ్మడి గుంటూరు జిల్లా (గుంటూరు, పల్నాడు) స్థానిక గణాంకాలు తల్లిదండ్రుల ఆవేదన మరియు విధానపరమైన లోపాలతో ఈ అంశాలను విశ్లేషిస్తుంది. ఆర్టీఈ చట్టం సెక్షన్ 12(1)(సి) ప్రకారం, ప్రైవేటు అన్‌ఎయిడెడ్ స్కూళ్లు 1వ తరగతిలో 25శాతం సీట్లను ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులు, ఎస్ సీ, ఎస్ టి, ఓబీసీ, మరియు ఇతర బలహీన వర్గాలకు ఉచితంగా కేటాయించాలి. ఆంధ్రప్రదేశ్‌లో 2025-26 అనాథలు, హెచ్ఐవీ బాధితుల పిల్లలు, దివ్యాంగులకు 5శాతం. ఎస్ సీ, ఎస్ టి, ఓబీసీ, మైనారిటీలకు 10శాతం, ఆర్థికంగా వెనుకబడిన ఇతర వర్గాలకు ( ఈడబ్ల్యూఎస్ ) 10శాతం రిజర్వేషన్లుగా కేటాయించారు. ఆసక్తి కలిగిన వారు ఏప్రిల్ 28 నుంచి మే 15 వరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. మే 16నుంచి 20 మధ్య అర్హతల ధృవీకరణ, మరియు మే 21నుంచి 24 మధ్య లాటరీ ఫలితాలు ప్రకటించబడతాయి. ఇంటర్వ్యూలు లేదా టెస్టులు ఉండవని చట్టం స్పష్టం చేస్తుంది.

**దరఖాస్తులు లక్షల్లో - సీట్లు వేలల్లో...:** 2023-24 విద్యా సంవత్సరంలో ఏపీ లో విద్యాహక్కు చట్టం కింద 1.2 లక్షల దరఖాస్తులు వచ్చాయి, కానీ 55,000 సీట్లు మాత్రమే కేటాయించబడ్డాయి. 2024-25లో రాష్ట్రవ్యాప్తంగా 45,000 మంది విద్యార్థులు అడ్మిషన్ పొందారు, కానీ వీరిలో 12శాతం మంది ఫీజు చెల్లించాల్సి వచ్చింది. 2013-14లో రాష్ట్రంలో కేవలం 5శాతం సీట్లు మాత్రమే విద్యాహక్కు చట్టం కింద భర్తీ అయ్యాయి, ఇది రాజస్థాన్ (64.9శాతం) వంటి రాష్ట్రాలతో పోలిస్తే చాలా తక్కువ.

**ఉమ్మడి గుంటూరులో...:** ఉమ్మడి గుంటూరు జిల్లా (గుంటూరు, పల్నాడు)లో ఆర్టీఈ అమలు రాష్ట్ర సగటుతో పోలిస్తే కొంత మెరుగ్గా ఉన్నప్పటికీ, సమస్యలు లేకపోలేదు. 2024-25లో గుంటూరు జిల్లాలో 12,500 దరఖాస్తులు వచ్చాయి, కానీ 5,200 సీట్లు మాత్రమే కేటాయించబడ్డాయి. పల్నాడు జిల్లాలో 8,000 దరఖాస్తులకు 3,000 సీట్లు కేటాయించబడ్డాయి. గుంటూరు జిల్లాలో 320 ప్రైవేటు అన్‌ఎయిడెడ్ స్కూళ్లు, పల్నాడులో 180 స్కూళ్లు ఈ చట్టం కింద నమోదు చేయబడ్డాయి, కానీ 15శాతం స్కూళ్లు మాత్రమే పూర్తి స్థాయిలో 25శాతం సీట్లను కేటాయించాయి. 2024-25లో గుంటూరులో 300 మంది తల్లిదండ్రులు లాటరీ అవకతవకలు, ఫీజు వసూళ్లపై జిల్లా విద్యాశాఖకు ఫిర్యాదు చేశారు. పల్నాడులో 150 ఫిర్యాదులు నమోదయ్యాయి, వీటిలో 60శాతం ఫీజు సంబంధిత సమస్యలు ఉన్నాయి.

**1వ తరగతి నిబంధన సడలించాలి ...:** ఈ చట్టం ప్రకారం విద్యార్థులు 1వ తరగతిలోనే దరఖాస్తు చేయాలనే నిబంధన పలు సమస్యలను సృష్టిస్తోంది. గుంటూరు, పల్నాడు జిల్లాల్లో అనేక కుటుంబాలు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఈ చట్టం గురించి 1వ తరగతి సమయంలో తెలుసుకోలేరు. ఫలితంగా 3వ లేదా 4వ తరగతిలో అవకాశం కోసం దరఖాస్తు చేయలేక పోతున్నారు. 2024-25లో గుంటూరు జిల్లాలో 25శాతం దరఖాస్తులు, పల్నాడులో 20శాతం దరఖాస్తులు 1వ తరగతి తప్ప ఇతర తరగతులకు వచ్చి తిరస్కరించబడ్డాయి. గుంటూరులోని 50 స్కూళ్లలో 2వ తరగతి నుంచి 5వ తరగతి వరకు ఖాళీ సీట్లు ఉన్నప్పటికీ చట్టం నిబంధన వల్ల ఈ సీట్లను బలహీన వర్గాల విద్యార్థులకు కేటాయించలేకపోతున్నారు.

**విద్యా సమానత్వం...:** 1వ తరగతి నిబంధన వల్ల అర్హులైన అనేక మంది విద్యార్థులు అవకాశాలను కోల్పోతున్నారు, ఇది చట్టం యొక్క సమానత్వ లక్ష్యానికి విరుద్ధం. చట్టాన్ని సవరించి 1వ తరగతి నుంచి 8వ తరగతి వరకు ప్రతి తరగతికి దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. .ఇది గుంటూరు, పల్నాడు జిల్లాల్లో ఎక్కువ మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరుస్తుంది.

**లాటరీ విధానం పై సందేహాలు...:** లాటరీ విధానం ఆన్‌లైన్‌లో పారదర్శకంగా నిర్వహించబడుతుందని ప్రభుత్వం చెప్పినప్పటికీ, సమస్యలు కొనసాగుతున్నాయి. 2024-25లో రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు స్కూళ్లు రీయింబర్స్‌మెంట్ జాప్యం కారణంగా విద్యాహక్కు చట్టం ద్వారా ఎంపికైన విద్యార్థుల నుంచి రూ.25,000-రూ.30,000 ఫీజులు వసూలు చేశాయనే విమర్శలు వచ్చాయి. గుంటూరులో 20 స్కూళ్లు, పల్నాడులో 12 స్కూళ్లు ఈ విధంగా ఫీజు వసూలు చేసినట్లు ఫిర్యాదులు వచ్చాయని ప్రచారం ఉంది. ఆన్‌లైన్ విధానం అమలవుతున్నప్పటికీ ఆడిట్ ప్రక్రియలు స్పష్టంగా లేవు. 2025-26 కోసం కొత్త కమిటీ ఏర్పాటైనప్పటికీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ మొత్తం చెల్లింపు విధానంపై స్పష్టత లేదు. లాటరీలో సీటు దక్కని విద్యార్థుల పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రాష్ట్రవ్యాప్తంగా 2024-25లో 1.2 లక్షల దరఖాస్తులకు 55,000 సీట్లు మాత్రమే కేటాయించబడ్డాయి, అంటే సగం మంది విద్యార్థులు అవకాశం కోల్పోయారు. గుంటూరు జిల్లాలో 7,300 మంది విద్యార్థులు లాటరీలో ఎంపిక కాలేదు, వీరు ప్రభుత్వ స్కూళ్లలో చేరవలసి వచ్చింది. పల్నాడులో 5,000 మంది విద్యార్థులు ఎంపిక కాక, ప్రభుత్వ స్కూళ్లలో మౌలిక సదుపాయాలు లేకపోవడంతో తల్లిదండ్రులు నిరాశకు గురయ్యారు. విద్యాహక్కు చట్టం పల్నాడు జిల్లాల్లో బలహీన వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించే గొప్ప అవకాశం. అయితే 1వ తరగతి నిబంధన, ఫీజు రీయింబర్స్‌మెంట్ జాప్యం, లాటరీ అస్పష్టత, మరియు ఎంపిక కాని విద్యార్థులకు ప్రత్యామ్నాయ లేమి ఈ లక్ష్యాలను సవాలు చేస్తున్నాయి. 1వ తరగతి నిబంధన సవరణ, పారదర్శక లాటరీ, మరియు సకాలంలో రీయింబర్స్‌మెంట్ ద్వారా చట్టం యొక్క స్ఫూర్తిని సాకారం చేసే అవకాశం ఉంది . ప్రభుత్వం, స్కూళ్లు, సమాజం కలిసి పనిచేస్తేనే ఈ చట్టం సామాజిక న్యాయాన్ని సాధించగలుగుతుంది.

## ప్రజల సమస్యలపై

# పోరాటం చేస్తాం

### గ్రూపు రాజకీయాలకు ఎక్కడ తావివ్వను
### గత మెజార్టీ కంటే భారీ మెజార్టీ కోసం కష్టపడి పని చేద్దాము
### వైయస్సార్సీపి మండల అధ్యక్షులు అన్నపురెడ్డి నర్సిరెడ్డి






**బెల్లంకొండ జులై 5 పెన్ పవర్**

బెల్లంకొండ మండల వైఎస్సార్సీపీ మండల నూతన అధ్యక్షులుగా అన్నపురెడ్డి నర్సిరెడ్డి ఎన్నికైన సందర్భంగా బెల్లంకొండ అడ్డరోడ్లోని కోట్లూరు శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవస్థానంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బెల్లంకొండ మండల ప్రజల సమస్యలపై పోరాటం చేస్తామని మండల ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి కార్యకర్తలకు నాయకులకు కలుపుకొని ఉమ్మడిగా 2029 వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఏర్పాటుకు కృషి చేస్తామని మండలంలో ఎక్కడా కూడా గ్రూపు రాజకీయాలకు తావివ్వనంటు పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో కూడా కమిటీలు ఏర్పాటు చేసి పార్టీ బలోపేతానికి కష్టపడి పని చేస్తారంటూ తెలిపారు. పార్టీ ఎదుగుదలకు ప్రతి ఒక్కరు పని చేయాలని ఒకరు పిలవలేదని ఎక్కడా కూడా కార్యకర్తలు అసహనం వ్యక్తం చేయకూడదన్నారు. పార్టీ అనేది ప్రతి ఒక్కరిదని ఆయన తెలియజేశారు. మండలంలో జరిగే ప్రతి కార్యక్రమానికి ప్రతి ఒక్క కార్యకర్త హాజరై ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. గతంలో వచ్చిన మెజార్టీ కంటే భారీ మెజార్టీతో ఈసారి పార్టీని గెలిపించాలని తెలియజేశారు. ఏ సమస్య ఉన్న ఆ సమస్యను తీర్చే విధంగా పనిచేస్తామని పేర్కొన్నారు. బెల్లంకొండ ఎంపీపీ చెన్నపురెడ్డి పద్మ వెంకటేశ్వరెడ్డి, చంద్రరెడ్డి, మర్రి ప్రసాద్ రెడ్డి, రమణ రెడ్డి, సర్పంచ్ కొండెబోయినా శ్రీనివాసరావు, పాపాయ పాలెం బ్రహ్మ రెడ్డి, వన్నాయా పాలెం వెంకటేశ్వర్లు, మన్నెస్తూ పాలెం సర్పంచ్ బాపూజీ, బెల్లంకొండ వైఎస్ఆర్సిపి మండల ఉపాధ్యక్షుడు మోలాలీ, మండల ఎస్సీ సెల్ నాయకులు గడ్డిపతి బాబు.భద్రయ్య, దండ సత్యనారాయణ రెడ్డి, నరసింహ నాయక్, రాము, పలువురు వైయస్సార్సీపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# దేశంలో ఎక్కడా లేని సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేస్తోంది - ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జులై 5**

కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమాన్ని బాపట్ల పట్టణం 33వ వార్డులో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొని ఇంటింటికీ వెళ్లి గత ఏడాది కాలంలో నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి,పెట్టుబడులు, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకుని, ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, కరపత్రాలను ప్రజలకు అందించారు. ప్రతి కుటుంబాన్ని కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకొని,వాటి పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని వార్డు నాయకులకు, అధికారులకు సూచించారు. అభివృద్ధిని ప్రతి ఇంటికి చేరవేయాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తు గురించి ఆలోచించే నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని అన్నారు. గత సంవత్సర కాలంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. అవి ప్రజలకు ఏ విధంగా అందుతున్నాయో తెలుసుకునేందుకే సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం అని అన్నారు. నిరుపేదల ఆకలి తీర్చడానికి బాపట్ల పట్టణంలో అన్నాక్యాంటీన్ ఏర్పాటుచేయడం జరిగింది. సీఎం సహాయ నిధి ద్వారా ఇప్పటి వరకు బాపట్ల నియోజకవర్గంలో 254 మంది అర్హులైన లబ్ధిదారులకు రూ.2కోట్ల 45 లక్షల 54వేల 150లు వైద్య ఖర్చులనిమిత్తం అందజేశామని తెలిపారు. గత ప్రభుత్వం ప్రజలకు అందించాల్సినటువంటి వైద్యంలో నిర్లక్ష్యం వహించగా కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత బాపట్లలోని ప్రభుత్వ ఆస్పత్రిలో అన్ని విభాగాలకు సంబంధించిన నిపుణులైన వైద్యులను నియమించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. ప్రస్తుతం ఉన్న 100 పడకల ఆస్పత్రి నుంచి 300 పడకల ఆస్పత్రిగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడం జరిగిందిని అన్నారు. బాపట్ల మున్సిపాలిటీలో రూ. 45 లక్షలతో సెంట్రల్ డివైడర్ సుందరీకరణ పనులు చేపట్టామన్నారు. బాపట్ల మున్సిపల్ పరిధిలో రూ.25లక్షలతో 5 పార్కులు సుందరీకరణ పనులు చేపట్టడం జరిగిందని అన్నారు. బాపట్ల మున్సిపాలిటీలో రూ.80లక్షలతో రోడ్లు, డ్రెయిన్లు మరమ్మత్తులు చేపట్టడం జరిగిందన్నారు. బాపట్ల మున్సిపల్ హైస్కూలు నందు రూ. 1కోటి 40లక్షలతో నూతన భవన నిర్మాణ పనులు పూర్తిచేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు కల్పనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుందని అన్నారు. దేశంలో ఎక్కడా లేని సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేస్తోంది. రెండు మూడు నెలలలో నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి అందించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చర్యలు చేపట్టారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో సూపర్ సిక్స్ పథకాలు అన్ని ప్రజలకు అందే విధంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల మార్క్ యార్డ్ చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి ,బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివ సాంబి రెడ్డి, రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి తాతా జయప్రకాశ్ నారాయణ, బాపట్ల పట్టణ అధ్యక్షుడు గొలపల మందపాటి ఆంద్రీయ, శ్రీనివాసరావు, వార్డు ప్రెసిడెంట్ ఐనంపూడి షాలెం రాజు మరియు క్లస్టర్,యూనిట్,బూత్ ఇన్ ఛార్జ్, తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## పేదరికం లేని సమాజం కోసమే ముఖ్యమంత్రి

# పీ-4కు శ్రీకారం చుట్టారు

### గ్రామాలకు చెందిన ఎన్నారైలతో స్థానిక నాయకులు సమన్వయం చేసుకొని, పీ-4ను విజయవంతం చేయాలి :ప్రత్తిపాటి.

### *9,800 బంగారుకుటుంబాల్ని ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా అధికారులు, నాయకులు పనిచేయాలి : ప్రత్తిపాటి*






**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూలై 05**

పేదరికం లేని సమాజమే లక్ష్యంగా.. పేదల జీవితాల్లో మార్పు తీసుకొచ్చేందుకు కూటమిప్రభుత్వం సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా వినియోగిస్తోందని, పీ-4 లో భాగంగా తొలిదశలో 15లక్షల కుటుంబాల్ని ఆర్థికంగా బలోపేతం చేయాలని ముఖ్యమంత్రి సంకల్పించారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ఆయన బంగారు కుటుంబాల ఎంపిక, మార్గదర్శుల పాత్ర : ప్రభుత్వ విధివిధానాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. పేద కుటుంబాల్ని ఆదుకునే మార్గదర్శుల ఎంపికపై దృష్టి పెట్టండి... పీ-4లో భాగంగా ప్రభుత్వం ఇప్పటికే నియోజకవర్గంలో 9,800 కుటుంబాలను గుర్తించిందని, ఆ కుటుంబాలకు అండగా నిలిచే మార్గదర్శుల ఎంపికపై యంత్రాంగం ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రత్తిపాటి సూచించారు. కనీస అవసరాలైన విద్యుత్.. గ్యాస్... వంటివికూడా లేని కుటుంబాలే ఎక్కువగా ఉన్నాయని, వాటికి మెరుగైన సౌకర్యాలు అందించిడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమన్నారు. పేద కుటుంబాల్లో చదువుకునే పిల్లలుంటే వారికి ఆర్థిక సాయం నిరుద్యోగులుంటే ఉద్యోగ కల్పన, వ్యాధిగ్రస్తులుంటే వారికి నాణ్యమైన వైద్యం అందించడం, సదరు కుటుంబాల ఆదాయ పెంపునకు చేయూత ఇవ్వడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని ప్రత్తిపాటి పేర్కొన్నారు. వికసిత్ ఆంధ్రప్రదేశ్ లో భాగంగా వికసిత్ చిలకలూరిపేట సాధన దిశగా అధికారులు సరైన ప్రణాళికలు సిద్ధం చేయాలని ప్రత్తిపాటి ఆదేశించారు. స్థానిక నాయకత్వం ఎన్నారైలు, అధికారులతో సమన్వయం చేసుకుంటూ.. పేద కుటుంబాల్ని ఆర్థికంగా బలోపేతం చేయాలి. ఆగస్ట్ 15 నాటికి 15 లక్షల పేద కుటుంబాల్ని పీ-4 పరిధిలో చేర్చి, వాటిని ఆర్థికంగా బలోపేతం చేయాలన్న దిశగా కూటమిప్రభుత్వం అడుగులేస్తోందని ప్రత్తిపాటి చెప్పారు. ఇప్పటికే గ్రామాలకు చెందిన పలువురు ఎన్నారైలు తమ ఉదారత చాటుకుంటున్నారని, గ్రామ.. మండల నాయకులు వారితో మాట్లాడి, పేద కుటుంబాల్ని అక్కున చేర్చుకునేలా చూడాలన్నారు. అధికార యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటూ, కూటమిపార్టీల శ్రేణులు నియోజకవర్గంలోని 10వేల కుటుంబాల్ని ఆర్థికంగా బలోపేతం చేయాలన్నారు. కార్యక్రమంలో మూడు మండలాల ఎంపీడీవో లు, ఎమ్మార్వో లు, టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు, జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, పఠాన్ సమాధ్ ఖాన్, మద్దుమలా రవి, కందుల రమణ, వివిధ హోదాలలో నాయకులు, అదికారులు తదితరులున్నారు.

# సిల్వర్ జూబిలీ అలుమ్ని రీయూనియన్ - 2025

## 1996-2000 బ్యాచ్ - కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ - బాపట్ల

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జులై 5**

25 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణాన్ని అనంతపు జ్ఞాపకాలతో జరుపుకుంటూ, బాపట్ల ఇంజినీరింగ్ కాలేజ్ 1996-2000 కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ బ్యాచ్ విద్యార్థులు తమ సిల్వర్ జూబిలీ రీయూనియన్ సందర్భంగా కళాశాల ప్రాంగణాన్ని సందర్శించారు. విద్య, స్నేహం, ఆశయాల కలయిక అయిన ఆ కాలక్షేపాన్ని మళ్లీ గుర్తు చేసుకుంటూ, కళాశాల వాతావరణం భావోద్వేగాలతో నిండిపోయింది. వేడుకల ఆరంభంలో ప్రిన్సిపాల్ డా. ఎన్. రామా దేవి మేడం స్వాగతోపన్యాసం ఇచ్చారు. ఈ సందర్భంలో ఆమె కళాశాల సాధించిన విశేష విజయాలు, భవిష్యత్తు లక్ష్యాలను ప్రతిపాదించారు. "మన కళాశాల విద్యా ప్రమాణాలలో కొనసాగుతున్న పురోగతి, పరిశోధనా ప్రాధాన్యత, మరియు విద్యార్థులకు అందిస్తున్న విస్తృత అవకాశాలు భవిష్యత్‌లో మరింత గొప్పస్థాయికి తీసుకెళతాయి," అని ఆమె తన ప్రసంగంలో పేర్కొన్నారు. ఈ రీయూనియన్ కార్యక్రమంలో కళాశాల డీన్లు, విభాగాధిపతులు హెచ్ ఓ డి, మరియు అధ్యాపక బృందం సైతం ఉత్సాహంగా పాల్గొన్నారు. అలుమ్ని సభ్యులతో వారు ఆప్యాయంగా మమేకమై, పాత జ్ఞాపకాలను పంచుకున్నారు. ఈ మహత్తర వేడుకకు బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై, అలుమ్ని సభ్యులను హృదయపూర్వకంగా ఆహ్వానించారు. "మీరు ఇప్పుడు వివిధ రంగాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్నా, ఈ విద్యాసంస్థను మరువకుండా, మీ అనుభవాలను యువ విద్యార్థులతో పంచుకుంటూ వారిని ప్రోత్సహించండి," అని ఆయన అన్నారు. బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ




కార్యదర్శి మనం నాగేశ్వరరావు మాట్లాడుతూ, "ఇది మనందరికీ ఎంతో గర్వకారణమైన, భావోద్వేగతమయిన క్షణం. మీరు తదుపరి రీయూనియన్‌కి మీ కుటుంబ సభ్యులతో రావాలని కోరుకుంటున్నాం," అని పేర్కొన్నారు. బీఈసీ అలుమ్ని అసోసియేషన్ అధ్యక్షుడు ఈవీఎస్ సాయి బాబు గారు, 1996-2000 కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ బ్యాచ్ సభ్యులను బీఈసీ అలుమ్ని అసోసియేషన్‌లో చురుకుగా భాగస్వామ్యం కావాలని కోరారు. "ఒకతాటిపై కలిసి, ఈ సంస్థకు, సమాజానికి సేవలందించేందుకు మనం ఒక శక్తివంతమైన నెట్‌వర్క్‌గా మారాలి," అని ఆయన అన్నారు. బీఈసీ అలుమ్ని అసోసియేషన్ కార్యదర్శి శ్రీ వి. బాలాజీ ప్రసాద్ , అలుమ్ని సభ్యులను సెమినార్లు, వర్క్‌షాప్‌లు, మెంటారింగ్ సెషన్లు వంటి ఉపకార



కార్యక్రమాల ద్వారా కళాశాలకు సాంకేతిక, శక్తిమంతమైన మద్దతు అందించాలని ఆకాంక్షించారు. ఈ రీయూనియన్‌లో అత్యంత భావోద్వేగభరితమైన క్షణం, వీరికి బోధన చేసిన ప్రియ ఉపాధ్యాయుల సన్మానం. ముఖ్యంగా డా. ఎన్. సుధాకర్ సర్ కు ప్రత్యేకంగా ఘన సన్మానం నిర్వహించారు. విద్యార్థులు తమ విద్యా దశలో జరిగిన అనుభవాలను, మధుర జ్ఞాపకాలను, వ్యక్తిగత సంఘటనలను మనస్ఫూర్తిగా పంచుకున్నారు. ఈ సిల్వర్ జూబిలీ రీయూనియన్ - 2025, పాత జ్ఞాపకాలతో, కొత్త ఆశయాలతో, భావోద్వేగాలతో నిండి విజయవంతంగా ముగిసింది. ఒకరికొకరు ప్రేరణగా మారుతూ, కళాశాల అభివృద్ధికి తమవంతు పాత్ర పోషించాలనే సంకల్పంతో అందరూ మరొకసారి కలిసే దిశగా ముందుకు సాగారు.

# సాతులూరి రత్నపాల్‌కు ఘన సన్మానం





**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి జులై 5**

పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు నరసరావుపేట మాజీ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి శనివారం సాతులూరి రత్నపాల్ 65వ జన్మదినాన్ని పురస్కరించుకుని అల్లూరి వారి పాలెం గ్రామంలోని వారి నివాసంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రత్నపాల్ ప్రజల సమస్యలపై ఎప్పుడూ స్పందించే వ్యక్తిగా పేరుగాంచారు అని అన్నారు. అంతేకాకుండా సమాజానికి ఎంతో సేవచేసారు అని అయన సేవలను కొనియాడుతూ, వారి సామాజిక నిబద్ధత, ప్రజల పట్ల చూపిన విధేయతను గుర్తుచేశారు. ఈ కార్యక్రమం ఆహ్లాదకర వాతావరణంలో కోనసాగింది. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు కరీముల్లా, పాలపర్తి వెంకటేశ్వర్లు, కందుల ఎజ్రా, గంటేనపాటి గాబ్రియేల్, కుక్కల పౌల్, జిల్లా యువజన అధ్యక్షుడు ఆకాష్ మరియు పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొని రత్నపాల్, సుజాత పాల్ దంపతులను అభినందించారు.

# యాజలి ఎఫ్ టీ ఓ ఆధ్వర్యంలో ఆగ్రో కెమికల్ కంపెనీస్ మేళా....





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జులై 5:**

కర్లపాలెం మండలం యాజలి గ్రామంలో రైతుల కోసం ఎఫ్ పి ఓ ఆధ్వర్యంలో ఆగ్రో కెమికల్ కంపెనీస్ మేళ శనివారం నిర్వహించారు. ఈ ఎఫ్ టి ఓ ఆగ్రో కెమికల్స్ మేళ నిర్వహించిన మేళాలో నార్మల్ ఆగ్రో ఇండియా కంపెనీ వారు రైతులకు అందుబాటు ధరలలో కొత్త రకం మందులను రైతులకు అందుబాటులోకి తీసుకురావటం జరిగింది.. జట్రైఫోటాప్‌జ అనే తెగులు మందు వరి మిరప మినుము పత్తి పెసర వంటి పంటలలో తెగులను అరికట్టడంలో దీర్ఘకాలికంగా పనిచేస్తుంది. అలాగే మౌంటెన్ అనే పురుగుమందు వరి పంటలో వచ్చే సుడిదోమ, గుడ్డు, పిల్ల మీద పని చేసే సరికొత్త ఉత్పాదన. యాజలి ఎఫ్ టీ ఓ ఆధ్వర్యంలో జరిగిన ఆగ్రో కెమికల్ మేలాకు యాజల గ్రామం నుండి విశేష స్పందన లభించింది. ఈ మేళాకు యాజుల గ్రామమే కాకుండా చుట్టుపక్కల ఉన్న 30 గ్రామాల రైతు సోదరులు ఈ నెలలో పాల్గొనడం జరిగింది. ఈ మేళాకు విచ్చేసిన రైతులతో సేల్స్ టీ స్ ఎం శ్రీమన్నారాయణ మాట్లాడుతూ ఈ రాబోయే ఖరీఫ్ కాలంలో రైతులు పండించే పంటలకు వచ్చే సస్యరక్షణ తెగుళ్లను నివారించడానికి మౌంటెనా అనే పురుగుమందులను గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల 30 గ్రామాల రైతులు సోదరులు పాల్గొన్నారు.

# ఎస్సీ కమిషన్ చైర్మన్ కలిసిన డాక్టర్ భానుమూర్తి



**స్టాఫ్ రిపోర్టర్, (పెన్ పవర్), మచిలీపట్నం, జులై, 05:**

ఎస్సీ కమిషన్ చైర్మన్ మచిలీపట్నం ప్రభుత్వ వైద్యశాల ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ జి భాను మూర్తి మర్యాదపూర్వకముగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు ఎస్సీ కమిషన్ చైర్మన్ కలిసిన డాక్టర్ భానుమతి కొద్దిసేపు ఆయనతో గడిపి పలు విషయాలపై సంభాషించారు.

## గడపగడపకు సుపరిపాలనలో

# తొలి అడుగు కార్యక్రమం

### - కాగిత కృష్ణ ప్రసాద్ -నియోజవర్గ ప్రజలకుఎల్లప్పుడు అండగాఉంటాను - కాగిత









**స్టాఫ్ రిపోర్టర్,(పెన్ పవర్) మచిలీపట్నం, జులై, 05:**

పెడన మండలం చోడవరం గ్రామంలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో పెడన నియోజకవర్గ పరిశీలకులు గొట్టిముక్కల రఘురామరాజు తో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రతి ఒక్కరికి కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను వివరించిన పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే మన పెడన నియోజకవర్గ ప్రజలకు రెట్టింపు సంక్షేమం అందించే దిశగా మేము నిరంతరం కృషి చేస్తున్నాం. గడపగడపకు వెళ్లి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు మీకు ఎంతవరకు అందుతున్నాయో లేదో అని తెలుసుకుని ఎక్కడైనా సమస్యలు ఉంటే అవి వెంటనే సంబంధిత అధికారులకు అక్కడ నుంచి ఫోన్ కాల్ చేసి పరిష్కారం అవ్వాలని అధికారులకు తెలియజేయడం జరిగింది. పట్టణ ప్రజలు ఎంతో సంతోషంగా కాగిత కృష్ణ ప్రసాద్ కి అభినందనలు తెలియజేశారు. రాష్ట్రం ఆర్థికంగా ఎదుర్కొంటున్న సవాళ్ల మధ్యలోనే పేదలకు సంక్షేమం, యువతకు అవకాశాలు, మహిళలకు ఆత్మవిశ్వాసం, వృద్ధులకు భరోసా ఇవ్వడంలో సీఎం చంద్రబాబు నాయుడు చేస్తున్న కృషి మరువలేనిది అని కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, యూనిట్, బూత్ ఇన్చార్జులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ క్రిమినల్ జస్టిస్ సిస్టం 2.%

### ఏపీ జైలు శాఖ ఐజి ఇండ్ల శ్రీనివాసు.ను కమిటీ ఆన్ ఆడిట్ ఆఫ్ టెక్నాలజీ ఇన్ ప్రిజన్స్ చైర్మన్ గా నియమించిన కేంద్రం

### జైళ్లలో అత్యాధునికరణ పనులకు శ్రీకారం, కేంద్ర ప్రభుత్వం పోలీస్, న్యాయవ్యవస్థ జైల్ శాఖ అనుసంధాన ప్రక్రియ





**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం, జూలై 5:**

కేంద్ర ప్రభుత్వం పోలీస్ న్యాయవ్యవస్థ జైల్స్ సౌజన్యంతో ఇంటిగ్రేటెడ్ క్రిమినల్ జస్టిస్ సిస్టం 2.% తో కేంద్ర ,రాష్ట్ర జైళ్లలో అత్యాధునిక టెక్నాలజీ వ్యవస్థ కు శ్రీకారం వివరాలు తెలియపరిచిన ఆంధ్రప్రదేశ్ జైలు శాఖ ఐజి ఇండ్ల శ్రీనివాస్. విశాఖ కేంద్ర కారాగారం లో విలేకరులతొ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న జైళ్లలో సూపరిండెంట్లకు14 లాప్టాప్ 108 కంప్యూటర్లు ప్రింటర్లు స్కానర్లు మంజూరు చేయడం జరిగిందని,జిల్లా,కేంద్ర, మహిళల కారాగారాల సూపరిండెండెంట్ లకు14 లాప్టాప్ లు, కంప్యూటర్లు ఇవ్వడం జరిగిందని, ఖైదీలకు సంబంధించిన సమాచారాన్ని నిక్షిప్తపరిచి సెంట్రల్ మినిస్ట్రీ ఆఫ్ ఎఫైర్స్ కి అనుసంధానం చేయడం జరుగుతుందని సమాచార సౌలభ్యత కోసం వీటిని అనుసంధానం చేయడం జరుగుతుందని అన్నారు. ముఖ్యంగా ఈ ప్రక్రియ ద్వారా సాంకేతికతను పరిపాలనను అనుసంధానం చేసే దిశగా ఈ ఆధునిక ప్రక్రియను వాడుకులోకి తీసుకుని రావడం జరుగుతుందని, తద్వారా సమాచార సేకరణ సమాచార క్రమబద్ధీకరణ సమాచార నిల్వలకు సంబంధించి అత్యంత గోప్యంగా వీటిని ఉంచడం జరుగుతుందని దానికోసం ఈ నూతన అత్యాధునిక వ్యవస్థను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఈ వ్యవస్థ ద్వారా వ్యక్తిగత పూర్తి సమాచారాన్ని పొందుపరచడం అవసరాన్ని బట్టి ఆ వ్యక్తి యొక్క పూర్తి సమాచారాన్ని తెలుసుకోవడం అవ్వడానికి వ్యవస్థ ఉపయోగపడుతుందని, ఖైదీలు యొక్కప్రతి ఒక్కరి వ్యక్తిగత సమాచారం దేశం మొత్తం అధికారులకు తెలుస్తుందని తద్వారా సమయము సమాచారము అత్యంత వేగవంతంగా చేరవేయడం జరుగుతుంది. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం దేశం లో రాష్ట్రాలు ఉన్న సీసీ కెమెరాలు వ్యవస్థ వాటి యొక్క పనితీరు మొత్తం కూడా ఎంతవరకు వీటిని వినియోగంలోనికి తీసుకుని వచ్చారు అన్నది కేంద్రం ఆడిట్ కమిటీని వేసింది ఇందులో నలుగురు జైలు శాఖ అధికారులు,ఇద్దరు బి పి ఆర్ డి అధికారుల మినిస్ట్రీ ఆఫ్ హోమ్ ఎఫైర్స్ నివేదిక మేరకు నియమించడం జరిగిందని, కమిటీ ఆన్ ఆడిట్ ఆఫ్ టెక్నాలజీ ఇన్ ప్రిజన్స్ చైర్మన్ ఇండ్ల శ్రీనివాసు ను నియమించింది. ఇందులో 20 రాష్ట్రాలను ఎంపిక చేయడం జరిగిందని ఈనెల 20 నుండి 20 రాష్ట్రాలలో కమిటీ ఐదు నెలల పాటు పర్యటించి ఇదే సంవత్సరం డిసెంబర్ నెలలో నివేదిక ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ పర్యటనలో సీసీ కెమెరాలు, బయోమెట్రిక్, కెమెరా యొక్క క్వాలిటీ ఫిక్సెల్స్ టెక్నికల్గా వాటి యొక్క పనితనం కెమెరా ఎంత పరిధిలో వీడియో క్యాప్చర్ చేయడం జరుగుతుంది అనే అంశాలను, పర్యటనలు ఎంపిక చేసిన జైల్ల నే కాకుండా నిర్ణయం మేరకు వేరే ప్రాంతాలను కూడా ఉన్న జైలను కూడా సందర్శించడం జరుగుతుందని,ముఖ్యంగా ఇ - ప్రీజన్స్ ఇ -సిస్టం పనితీరు క్యాప్చర్ చేస్తున్న డేటా రక్షణ చర్యలు సీసీ కెమెరా పనితీరు మొదలగు అంశాలపై పర్యవేక్షణ ఉంటుందని వీటిలో గ్రేడ్లు ఉంటాయని ఉత్తమ గ్రేడ్ కనబరిచిన జై లను కూడా గుర్తించడం జరుగుతుందని తెలియజేశారు.

## ఘనంగా నిర్వహించిన రక్షణ సైన్యం నూతన రాష్ట్రీయ నాయకుల ప్రతిష్ట కార్యక్రమం






**పెన్ పవర్ బాపట్ల జులై 5**

రక్షణ సైన్యం నూతన రక్షణ సైన్యం రాష్ట్రీయ నాయకుల గా నియమించబడిన కమిషనర్ దాసరి డానియల్ రాజు ప్రతిష్ట కార్యక్రమం శనివారం నాడు బాపట్ల రక్షణ సైన్యం సెంట్రల్ కోర్ నందు ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రిటైర్డ్ కమిషనర్ లాల్కియాంలోవ మరియు లేహలింపుయ్ దంపతులు విచ్చేసి నూతన సైన్యం రాష్ట్రీయ నాయకులుగా ప్రతిష్టించటం జరిగింది. ఈ కార్యక్రమనకు ఇండియన్ సెంట్రల్ పరిధిలోని వివిధ డివిజన్ల నుండి అనేకమంది మండల నాయకులు మరియు సేవకులు రక్షణ సైన్యం వీరులు యవనస్తులు స్త్రీలకూటం వారు పాల్గొని నూతన నాయకులు వారిని ఘనంగా సన్మానించడం జరిగినది. బాపట్ల మండల నాయకులు మేజర్ పి ఏసు పాదం పర్యవేక్షణలో స్థానిక డివిజన్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బి.ఎ బెనర్జీ మేనన్, దాసరి శ్యామ్ లివింగ్ స్టన్, కాగిత వరప్రసాద్, గేరా మందపాటి డేవిడ్ రాజుమణిభూషణ్, దాసరి శ్యామ్ బాబు మరియు ఆర్య కొర్నేలు యొక్క సహకారంతో ఏర్పాటులను నిర్వహించి ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

## సీనియర్ పాత్రికేయులు డాక్టర్ కంచర్ల రామయ్య సంస్మరణ కార్యక్రమంలో ప్రముఖులతో కలిసి పాల్గొన్న విక్కుర్తి



**పెన్ పవర్ చల్లపల్లి జులై 5**

ప్రముఖ పాత్రికేయులు, ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల వ్యవస్థాపకులు డాక్టర్ కంచర్ల రామయ్య సంస్మరణ కార్యక్రమంలో విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు పలువురు ప్రముఖులతో కలిసి పాల్గొన్నారు. కుప్పం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తండ్రి కంచర్ల రామయ్య జూన్ 19వ తేదీన మరణించారు. శనివారం కందుకూరులోని ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో రామయ్య సంస్మరణ సభను ఏర్పాటు చేశారు. చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి లతో పాటు పలువురు టిడిపి ముఖ్య నేతలతో కలిసి విక్కుర్తి శ్రీనివాస్, రామయ్య పెదకర్మ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విక్కుర్తి మాట్లాడుతూ, పాత్రికేయునిగా రామయ్య సేవలను కొనియాడారు. ఈనాడులో పనిచేస్తూ, ఈనాడు రామయ్యగా ప్రసిద్ధిగాంచిన కంచర్ల రామయ్య ఎన్నో ప్రజల సమస్యలను వెలుగులోనికి తెచ్చి, పరిష్కరించిన ఘనత రామయ్యకే దక్కుతుందన్నారు. ఈ సందర్భంగా టిడిపి ముఖ్య నేతలతో కొద్దిసేపు ప్రస్తుత రాజకీయాల గురించి విక్కుర్తి చర్చించారు.